ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
ఆదివారం,ఏప్రిల్,05,2026
పేజీలు : 8

## హెచ్ పివి వ్యాక్సిన్ ప్రారంభించిన సర్పంచ్

రేగోడు ఏప్రిల్ 4(ప్రజాదర్బార్)మండలకేంద్రంలోని ప్రాతమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య శాఖ మంత్రి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా చేతులమీదుగా శనివారం నాడు హెచ్ పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రిబ్బేన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా. సర్పంచ్ పర్వీన్ చోటు మియా మాట్లాడుతూ14 ఏళు నిండిన బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వారికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని అన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ

**- మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్-రైతు సంక్షేమం, విద్య, వైద్యం సంక్షేమంపై అధిక నిధులు కేటాయిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం-మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్-క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు పకడ్బందీ చర్యలు:జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**





మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్): దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల సంక్షేమం అభివృద్ధి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, రైతు సంక్షేమం విద్య వైద్యం అధిక నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని, క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ అందజేస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ లు అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ గార్డెన్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి, సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భం గా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ లోని ఇందిరమ్మ ప్రభుత్వం అని, గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గడ్డి మందు ద్వారా క్షణిక ఆవేశంతో అనేకమంది యువత ప్రజలు చనిపోయారని అట్టి మందును బ్యాన్ చేసినం దుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి, గ్రామాలు పట్టణాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం లోని (92) మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రజలకు మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, సన్న బియ్యం పథకం ద్వారా ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలకు సంబంధించి జిల్లాలోని (558) రేషన్ షాపుల ద్వారా, 2,77,973, మంది కార్డుదారులకు, 15, 734,361 మెట్రిక్ టన్నులు ఏప్రిల్ నెలలో ఒకటేసారి 8,22,548 మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, నియోజకవర్గం లోని 190 రేషన్ దుకాణాల ద్వారా, 1,02,867, కార్డుదారులకు, 3,07,846 లబ్ధిదారులకు, 23,531,1.1100 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, పట్టణ స్థాయిలలో గ్రామసభలు నిర్వహించి షెడ్యూలు ప్రకారం రైతుల సంక్షేమం పేద ప్రజల కు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న రకాలకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి 2 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు మంజూరు తదితర అనేక పథకాలు, ప్రవేశపెట్టి నిధులు కేటాయిస్తూ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులందరికీ అందించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గడ్డి మందు నివారణకు మహబూబా బాద్ శాసనసభ్యులు చర్యలు తీసుకోవడం ఆ మందును ప్రభుత్వం బ్యాన్ చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి వారి అభ్యున్నతికి కృషి చేయడం కోసం జిల్లా యంత్రాంగం ఎప్పుడు ముందుంటుందని, సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సంబంధిత సర్పంచులు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04: ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం దిగ్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. భోజన నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న తాగునీటి సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి నిల్వ ట్యాంకులను నిరంతరం శుభ్రపరచాలని సూచించారు.



## పశు సంవర్ధక శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా., సుబ్బారాయుడు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్) పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా తీయించా లని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారాయుడు తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శన చేశారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ లోని కొత్తగడి పశువైద్యశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ... రైతులు,పశు యజమానులు పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఎల్లప్పుడూ పశు వైద్యులు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు. గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు గాలికుంటు టీకాలు తీయించాలని తెలిపారు. సిబ్బంది పని వేళలు పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ సదానందం, ఏడి పూర్ణచందర్ రావు, సిబ్బంది తదితరులు ఉన్నారు


## చేగూరు పాఠశాలలో మంచినీటి ప్లాంట్ ప్రారంభం

నందిగామ ఏప్రిల్ 4 (ప్రజాదర్బార్):- సామాజిక బాధ్యతలో విద్యార్థులు సరికొత్త ఆదర్శాన్ని నెలకొల్పారు. హైదరాబాద్ డెమోక్రటిక్ సంఘ్‌కు చెందిన విద్యార్థులు తమ స్వంత నిధులతో రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు విద్యార్థిలు. ఈ వేడుక గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం చేతుల మీదుగా ప్రారంభం చేపించారు విద్యార్థులు. సర్పంచ్ మాట్లాడుతూ కేవలం చదువుకే పరిమితం కాకుండా, తోటి విద్యార్థుల ఆరోగ్యం కోసం యువతీయువకులు చూపిన చొరవ అందరికి ఆదర్శనీయమని ఈ ప్లాంట్ ద్వారా వందలాది మంది విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు ,వార్డు సభ్యులు,రాజశేఖర్,హెడ్ మాస్టర్ రాజ రెడ్డి, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్రతినిధులు ప్రతిక్ష, ప్రశాంత్, పురుషోత్తం రావు, కె.శ్రీనివాస్ రావు, తావున్య, చంద్రకళ, భాగ్య, సురేష్,భీమయ్య, ప్రవీణ్, ,ఉపాధ్యాయులు,తదితరులుపాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ లక్ష్మీ గోదా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామిదేవాలయం ప్రథమ వార్షిక ఉత్సవ వేడుకలు

జగిత్యాల, ఏప్రిల్04, (ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణము లోని నిజామాబాద్ రోడ్ లో గల శ్రీగుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో 2025 సంవత్సరం నిర్మింపబడిన శ్రీ లక్ష్మీ గోదా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రథమ వార్షిక ఉత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఉదయం సత్సంగం,భజనలు, మహా హారతి, అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు అనంతరం ఆలయంలో స్థాపితం చేసిన 108 కల శాలతో స్వామి వారి మూలమూర్తికి అభిషేకను ఘనంగా నిర్వహించారు తదుపరి ఫల పంచామృత అభిషేకం నిర్వహించారు అవభృత స్నానం మంత్రపుష్పం అలం కరణ అనంతరం విచ్చేసినటు వంటి భక్తులకు మహా హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయం లో హోమం పూర్ణాహుతి శ్రీ లక్ష్మీ, గోదాదేవి, శ్రీ





వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవం నకు వచ్చిన భక్తులం దరికీ మహా ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక, శ్రీమాన్ నంబి వాసుదేవాచార్య కౌశిక, ఆలయ అర్చకులు రాంజీ మహారాజ్, రాహుల్ మిశ్రా, మరియు గోసం అజయ్ శర్మ, ఆచి శ్రీ విష్ణు చరణ్ ఆచార్య, ఆచి శ్రీరంగ వైభవ్ ఆచార్య, ఆలయ నిర్వాహకులు యాంసాని మహేష్, సుజాత, దంపతులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్4: ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించేందుకు వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆసుపత్రి లోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్‌పేషంట్ విభాగం తదితరాలను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉ ండకూడదని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత,




ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సుపరిం టెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, ఆర్ ఎం ఓ లు, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిగూడలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు ఆర్థిక భరోసా



మర్రిగూడ, ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్): ఆపదలో ఉ న్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ఈ సహాయాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్యాల రంగారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చిట్యాల రంగారెడ్డి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద ఆధారంగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ నిధి ద్వారా ప్రభుత్వం తక్షణ సహాయం అందించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో మన ప్రాంతానికి చెందిన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందడం సంతోషకరమని తెలిపారు. శివన్నగూడ గ్రామానికి చెందిన మోర శ్రీను రూ. 60,000, నాగబండి మాధవులు రూ. 48,000, గొట్టె వెంకటయ్య రూ. 45,500, మద్ది పరమేష్ రూ. 34,500, కీలుకత్తుల ముత్తమ్మ రూ. 16,000, వనపర్తి శారదా రూ. 26,000, పంగ ధనమ్మ రూ. 24,000, కంచర్ల మాధవరెడ్డి రూ. 42,500 చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోర నర్సింహా, కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలు ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచి వారికి కొత్త ఆశలు నింపుతున్నాయని తెలిపారు.



# అల్వాల్ లో అసంక్రమిత వ్యాధుల వైద్య శిబిరము



అల్వాల్, మార్చి 4 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరిధి సూర్య నగర్ లో శనివారం అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే ఎన్ సి డి (నాన్ – కమ్యూనికేబుల్ డిసీజెస్) అసంక్రమిత వ్యాధుల వైద్య శిబిరము ఏర్పాటు చేశారు. మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించడానికి ఉచిత పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ శ్రీకాంత్, సూపర్వైజర్ మరియా రాణి, సిస్టర్ సహనాజ్, ఆశ వర్కర్లు అనూష, మంజుల, కావ్య, నవనీత, మమత, స్థానికులు గొట్టిముక్కుల శ్రీనివాస్ గౌడ్, జ్యోతి గౌడ్, శారద, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల ను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మునిపల్లి, ఏప్రిల్ 04, ( ప్రజా దర్బార్ ) రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో మునిపల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన 14,50,000/– సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం నాడు మునిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ విజయకుమార్, చిన్నచెల్మెడ సర్పంచ్ గాయత్రి రుద్ర కృష్ణ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదల గుండెల్లో వెలుగులు నిండుతాయని అందుకు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుదేరా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రహీం, సదాశివుడు, వీరన్న అన్ని గ్రామాల సర్పంచులు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నగదు బదిలీ కేంద్రాలుగా రేషన్ దుకాణాలు కిలో బియ్యానికి రూ. 10 నుంచి రూ. 15 అందజేత

## - పక్కదారి పడుతున్న పీడీఎస్ బియ్యం - ప్రతీనెల కోటా డ్రా కోసం బయో మెట్రిక్







గద్వాల ఏప్రిల్ 3 ప్రజాదర్బార్: జోగుళాంబ గద్వాల జిల్లాలోని పలు రేషన్ దుకాణాలు నగదు బదిలీ కేంద్రాలుగా మా రుతున్నాయి. నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బి య్యం పక్కదారి పడుతోంది. గతంలో కొందరు రేషన్ బి య్యం దళారులకు విక్రయించి నగదు తీసుకోగా... ప్రస్తు తం పంథా మారింది. రేషన్ దుకాణాల వద్దనే బియ్యం దందా బాహాటంగా సాగుతోంది. కొన్ని చోట్ల రేషన్ డీలర్లే దళారుల అవతారమెత్తి బియ్యం పంపిణీని నగదు బదిలీ పథకం మారుస్తున్నారు. బియ్యం కోటాకు బదులుగా కిలో బియ్యం డిమాండ్ బట్టి రూ. 10 నుంచి రూ. 15వ రకు లెక్కగట్టి మరీ కార్డు దారులకు నగదు ఇస్తున్నారు. డీలర్ల నుంచి కొనుగోలు చేస్తున్న సన్నబియ్యాన్ని మధ్యవర్తులు వనపర్తి జిల్లా రాయచూర్ ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్లు స్వయంగా కార్డుదారుల నుంచి కేజీ 15 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యాన్ని నేరుగా మధ్యవర్తులకు విక్రయిస్తున్నారు. ఇలా మధ్యవర్తుల ద్వారా కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాకు, వనపర్తి జిల్లాలో పలు మిల్లులకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**డీలర్లు గప్‌చుప్‌గా..**

జిల్లాలో కొందరు రేషన్ డీలర్లు సన్న బియ్యం వ్యాపారం గప్‌చుప్‌గా నడిపిస్తున్నారని తెలుస్తోంది. కార్డుదారులు వేలిముద్ర వేస్తే బియ్యంకు బదులుగా నగదు బదిలీ చేశారని ఆరోపణలు ఉన్నాయి. రేషన్ డీలర్లు వేలిముద్ర వేసిన లబ్ధిదారులకు కిలో రూ 15 వరకు చెల్లించారు. సన్న బియ్యం కూడా మళ్లీ పొరుగు రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు. రేషన్ బియ్యం కొనుగోలు అక్రమార్కులకు లాభదాయకంగా మారిందని చెప్పుకుంటున్నారు.

**రేషన్ దుకాణల నిర్వహణ ఇష్టారాజ్యం**

జిల్లాలో రేషన్ దుకాణాల నిర్వహణ ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నది. పేరు ఒకరిదైతే నిర్వహణ మరొకరు చేస్తూ రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ దుకాణం దక్కించుకున్న డీలర్, వివిధ కారణలతో తొలగించిన డీలర్ల స్థానంలో కేటాయించిన ఇన్‌చార్జీలు మాత్రమే సరుకులు పంపిణీ చేయాలి. కాకుండా బినామీలు నిర్వహిస్తూ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. దీనికి తోడు డీలర్లకు మాత్రమే తెలియాల్సిన ఈ-పాస్ మిషన్ల కీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బినామీల చేతుల్లోకి వెళ్లాయి. దీంతో వారే ఓపెన్ చేసి బియ్యం పంపిణీ చేస్తున్నారు. రేషన్ దుకాణాలపై పర్యవేక్షణ లేకపోవడంతో బినామీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో బినామీ డీలర్లు కీ రోల్ పోసిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు స్పందించి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**చర్యలు తీసుకుంటున్నాం**

రేషన్ బియ్యం తరలించే వారిపై చర్యలు తీసుకుంటున్నాం. పీడీఎస్ బియ్యం నిల్వలు ఉన్నట్లు సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు తెలిస్తే వెంటనే మాకు సమాచారం అందించాలి.

--స్వామి కుమార్- డిఎస్ఓ..

# మట్టి బంగారం అయ్యిందా....? వచ్చిన ఐదు లక్షలు మట్టి ఇసుక కేనా....

## - లబోదిపోమంటున్న ఇందిరమ్మ లబ్ధిదారులు-నిద్ర పోతున్న మండల రెవెన్యూ అధికారులు...



చంద్రుగొండ ఏప్రిల్ 04 ప్రజా దర్బార్ :చంద్రగొండ మండలంలో బంగారాన్ని అయినా కొనొచ్చు కానీ మట్టిని కొనలేకపోతున్నామని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆందోళన పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే చంద్రగుండ మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇల్లు పూర్తి కావస్తున్న సమయంలో మట్టి మాఫియా గట్టిగా వాళ్ళ రక్తాన్ని పిండేస్తుంది .ఇంటిని నిర్మించిన తర్వాత ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో మట్టిని చదును చేసే క్రమంలో లబ్ధిదారుడు మట్టి కొరకు మాఫియాను ఆశ్రయించడం ఆ మాఫియా లబ్ధిదారుడి రక్తాన్ని పీల్చి పిండేస్తున్నారు. మట్టి దొరకట్లేదని బంగారమైన దొరుకుతుంది కానీ మట్టి దొరకటం లేదని మాఫియా చెప్పడంతో లబ్ధిదారుడు తన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం మధ్యలోనే ఆగుతుందన్న భయంతో బంగారాన్ని కూడా తనకా పెట్టి మట్టిని కొనుగోలు చేస్తున్నాడు. రెవెన్యూ అధికారుల్ని లోపరుచుకొని మండలంలో మట్టి మాఫియా పెట్రేగిపోతుంది అని ఎవరిని అడిగినా కూడా రేటు అమాంతం పెంచుతూ మాకు దొరకడం లేదని అధి కారులు మామూళ్లు ముసుగులో ఉండటం వలన రేటు ను పెంచుతున్నామని మాఫియా చేప్పసాగారని ఇందిరమ్మ లబ్ధిదారులు తెలిపారు. ఏ అధికారి నోరు మెదపకపోవడంపై ఇందిరమ్మ లబ్ధిదారులు చేసేదేమీ లేక మట్టిని కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఇన్నాళ్ల ఇసుకతో బాధపడ్డాము ఇప్పుడు మట్టితో కూడా బాధపడుతూ వస్తున్నాము మాకు ప్రభుత్వం ఇచ్చిన ఐదు లక్షల రూపాయలు మాకు ఇసుక మట్టికే పోతున్నాయని బోరుమంటున్నారు. ఇసుక మట్టి మాఫియా అధికారులను లోబరుచుకొని మామూలు ఇస్తూ నోరు మెదపకుండా చేయడం వలన రేట్లు మేము చేసేదేమీ లేక వారు ఎంత అంటే అంత రేటుకి కొనుగోలు చేయాల్సి వస్తుందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఇసుక మట్టి మాఫియా వారిపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# ఆరోగ్య సంజీవిని తాటి ముంజలు

## --వేసవి కాలంలో ప్రకృతి పరంగా లభించే సహజ శీతల ఫలం--ఆరోగ్య సంజీవిని-- పిల్లలు పెద్దలు వేసవి కాలంలో ఇష్టపడి తినే పండు తాటి ముంజలు









జగిత్యాల, ఏప్రిల్04, (ప్రజాదర్బార్) వేసవి కాలంలో ప్రకృతి మనకు ఇచ్చిన అద్భుతమైన వరం తాటి ముంజలు. ఇవి సహజంగా చల్లదనాన్ని అందించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.ఆరు అరటి పండ్లలో ఉండే పొటాషియం ఒక్క తాటి ముంజలో ఉంటుంది బి.పి ని అదుపులో ఉంచి కోలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది ఎముకలను బలంగా ఉంచుతుంది వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ తాటి ముంజల వలన ఆరోగ్య ప్రయోజనాలు చాలా వున్నాయి తాటి ముంజలు తినడం వలన శరీరానికి చలువ చేస్తుంది తాటి ముంజలు శరీరానికి సహజ కూలెంట్‌లా పనిచేసి శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. వేసవి వేడి నుంచి తక్షణ ఉపశమనం ఇస్తాయి.డీహైడ్రేషన్ నివారణ ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి కావాల్సిన ద్రవాలు మరియు ఎలక్ట్రోలైట్లు అందుతాయి.జీర్ణక్రియమెరుగుదల మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించిజీర్ణవ్యవస్థను శుభ్రంగాఉంచుతాయి. బరువు తగ్గడానికి సహాయం తక్కువ క్యాలరీలు ఎక్కువ పీచు పదార్థం కడుపు నిండిన భావన కలిగి బరువునియంత్రణకుసహాయపడుతుంది.చర్మ సంరక్షణ చెమటకాయలు, దద్దుర్లు, చర్మంపై మంట వంటి సమస్యలపై తాటి ముంజల గుజ్జు రాస్తే ఉపశమనం లభిస్తుంది.ఈ తాటి ముంజలలో ఔషధ గుణాలు చాలా ఎక్కువ లివర్ ఆరోగ్యం కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. శక్తిని ఇస్తుంది సహజ చక్కెరలు ఉన్నందున అలసటను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది.రోగనిరోధక శక్తి పెంపు చేస్తుంది విటమిన్–సి మరియు బి–కాంప్లెక్స్ ల వలన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ తాటి ముంజలు గర్భిణీలకు మేలు వికారం, వాంతులు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు వైద్యులను సంప్రదించిన తరువాతనే వారి సూచనలు మేరేకే తినాలి చిన్న సూచనలు లేత గోధుమ రంగు పొట్టు తీసేయకుండా తింటే ఎక్కువ ఫైబర్ లభిస్తుంది ముదిరిన ముంజలు జీర్ణం కావడం కష్టమవుతుంది తాజా మరియు లేతగా ఉన్నప్పుడు తినడం చాలా ఆరోగ్యం ఉత్తమం .తాటి ముంజలు వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచి, నీటి లోపాన్ని నివారించి, జీర్ణక్రియ నుండి చర్మ ఆరోగ్యం వరకు అనేక ప్రయోజనాలు అందించే సహజ మైన సూపర్ ఆహారం ఈ తాటి ముంజలు ప్రొద్దున్నే కాళీ కడుపునా తింటుంటే ఆ ఆనందమే వేరు గా ఉంటుంది ఒంటిని శీతల పరుస్తూ కడుపులో మాలినాలు ఉంటె తీసేస్తూ లివర్ ని శుభ్రపరుస్తూ మధుమేహ గ్రస్తులకు ఊరట కలిగిస్తూ చర్మ సంబంధిత వ్యాధులను రానివ్వకుండ మొహజంలో గ్లామర్ తెస్తూ! కిడ్నీ సమస్యలకు నివారణ కలిగిస్తూ రక్తంలో గ్లూకోస్ లాంటి ఇతరత్రా విటమిన్స్ దేహానికి అందిస్తూ! అసిడిటికి ఉపశమనాన్ని కలిగిస్తూ! ఎముకల్లో బలన్ని సోడియం ద్వారా అందిస్తూ! ప్రపంచంలోనే అత్యధిక ధర లక్షల్లో వేళల్లో గల నీరు “అక్వాడి క్రిష్ట త్రిబుతో ఏ మోడీగ్లాని ఏవియాన్ కోననిగారి బ్లింగ్ హెఛ్2ఓ వీన్ 10బీసీ ఆక్వాడెకో,లాక్వీన్ ఆర్టిస్, లాంటి ఖరీదైన నీరు కంటే తాటి చెట్టునుండి వచ్చిన ముంజకాయలో నీరు దేహానికి ఎంతో మేలు చేస్తాయి .తాటి ముంజలు వేసవిలో లభించే అత్యంత చల్లదనానిచ్చే, ఆరోగ్యకరమైన పండ్లు. ఇవి శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, డీహైడ్రేషన్ నుండి రక్షిస్తాయి. విటమిన్ బి,సి, ఐరన్, కాల్షియం, మరియు పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మృదువైన జెల్లీలా ఉండే ఇవి జీర్ణక్రియను మెరుగుపరచి, కిడ్నీలో రాళ్ల నివారణకు సహాయపడతాయి.ముంజల ప్రయోజనాలు పరిశీలిస్తే శరీరాన్ని చల్లబరుస్తాయి వేసవి వేడి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి. పోషకాల నిధి విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండి, శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతాయి.జీర్ణక్రియకు మంచిది మలబద్ధకం, కడుపులో మంటను తగ్గిస్తాయి.చర్మ సంరక్షణ వీటిని తింటూ ఉండాలి వేసవిలో వచ్చే దద్దుర్లు, చర్మ సమస్యలను తగ్గించడంలోసహాయపడతాయి.తక్షణ శక్తినిఅందిస్తాయి. ముంజలు తినేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చాలా ఎక్కువ మొత్తంలో తింటే కడుపు నొప్పి లేదా జీర్ణ సమస్యలు రావచ్చు అయితే ప్రతిరోజూ ఒక పరిమితిలో (3–4 ముంజలు) తినడం ఆరోగ్యకరం. తాటి ముంజలు ఆరోగ్యానికి మంచివా చెడ్డవా అని చుస్తే వేసవిలో వచ్చే తాటిముంజలు ఎంతో ప్రత్యేకమైనవి వీటిని పిల్లలు, పెద్దలు వయసుతో సంబందం లేకుండా అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. అయితే, ఈ తాటి ముంజలు ఆరోగ్యానికి మంచివా? చెడ్డవా? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం తాటిముంజలు వీటిని ఐస్ ఆపిల్ అని కూడా అంటారు దీనిని వేసవి సూపర్ ఫుడ్ అని అంటారు.ఈ తాటిముంజలు బయటి నుండి కొబ్బరిలా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటాయి. మండే వేసవిలో మన ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రకృతి ప్రసాదించిన వాటిల్లో తాటిముంజలు చాలా ప్రత్యేకమైనవి. పిల్లలు, పెద్దలు వయసుతో సంబందం లేకుండా వీటిని అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. ఇవి కల్తీలేనివి అలాగే స్వచ్ఛమైనవి. మండుటెండల నుండి ఈ తాటిముంజటు మంచి ఉపశమనం కలిగిస్తాయి. వేసవి సెలవలకు పల్లెటూర్లు వెళ్లేవారు ఖచ్చితంగా వీటిని తింటుంటారు వీటిని ఎంత తిన్నా ఇంకా తినాలి అనే భావన కలుగుతుంది. తాటిముంజలు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం తాటిముంజల ఆరోగ్య ప్రయోజనాలు తాటి ముంజల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మీరు వీటిని తిన్న వెంటనే మీ శరీరం వెంటనే హైడ్రేట్ అవుతుంది.కడుపు చల్లబడుతుంది తాటి ముంజలు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి వీటిలో నీటిశాతం ఎక్కువ ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి సమ్మర్‌లో డీహైడ్రేషన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఈ పండు ఎంతగానో సహాయపడుతుంది.గుండె ఆరోగ్యానికి.తాటి ముంజల్లో పొటాషియం సమృద్ధిగా ఉండడం వలన గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తాయి.లివర్ సంబంధిత సమస్యలను.వేసవిలో తాటిముంజలను రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల లివర్ సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. వీటిని తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. రొమ్ము క్యాన్సర్ అవకాశాలను.వేసవిలో వీటిని తీసుకోవడం వల్ల వికారం, వాంతులను తాటిముంజలు నివారిస్తాయి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను కూడా బాగా తగ్గిస్తాయి. కడుపు సమస్యలకు మేలు: వేసవి కాలంలో తాటిముంజలు మీ కడుపును ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇది తక్షణమే మీ కడుపుకు చల్లదనాన్ని అందిస్తుంది. దీన్ని తినడం వల్ల మీ జీర్ణవ్యవస్థ బలపడుతుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది: బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కారణంగా ప్రజలు చాలా త్వరగా అంటు వ్యాధులకు గురవుతారు. కాబట్టి, మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి మీరు విటమిన్ సి అధికంగా ఉండే ఈ తాటిముంజలను తినవచ్చు.జీవక్రియను పెంచుతుంది: బలహీనమైన జీవక్రియ కారణంగా, ప్రజలు అధిక బరువు పెరుగుతారు. అలాగే ఊబకాయానికి గురవుతారు. అయితే, ఫైబర్ అధికంగా ఉండే ఈ పండును తీసుకోవడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. అలాగే, దీన్ని తినడం వల్ల ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు.మధుమేహం రోగులకు ప్రయోజనకరం మధుమేహ రోగులకు తాటిముంజలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది చక్కెరను నియంత్రిస్తుంది.చర్మ ఆరోగ్యానికి.తాటి ముంజల గుజ్జును ముఖానికి పైపూతలా వేసుకుంటే చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది చర్మానికి కావల్సినంత తేమను అందిస్తుంది. వేసవిలో చెమటకాయల్ని నివారిస్తుంది. అలాగే ముఖంపై ఏర్పడే మచ్చలను తగ్గిస్తుంది. ఈ తాటి ముంజలు ఎవరు తినవద్దు అంటే తాటి ముంజల్ని మితంగా తినాలి ఎందుకంటే ఈ రోజుల్లో చాలా మంది కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు వీటికి దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే తాటి ముంజల్లో ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, ఉబ్బరం వచ్చే ప్రమాదం ఉంది. లేత ముంజలు తినడం వల్ల అంతగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ గడ్డ ముంజలు తింటే ఇలాంటి వారి సమస్యలు మరింత ఎక్కువయ్యే ప్రమాదముంది. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు కూడా తాటి ముంజలు తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీటిని తినడం వల్ల అలెర్జీలు కలిగే ప్రమాదముంది. తాటి ముంజల్లో ఉండే ఇథనాల్ లిపిడ్ గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. పాలిచ్చే తల్లులు తాటి ముంజలు తినడం వల్ల శిశువులకు కడుపు నొప్పి వచ్చే ప్రమాదముంది. అందుకే ఇలాంటి వారు వీటిని తినే ముందు వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోవడం మేలు.

కాలేయం మానవ శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. అయితే, ఫ్యాటీ లివర్, కాలేయ సమస్యలతో బాధపడేవారు తాటి ముంజలకు దూరంగా ఉండటమే మేలు. తాటి ముంజల్లో ఇథనాల్ లిపిడ్ జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుంది. ఇప్పటికే ఫ్యాటీ లవర్‌తో బాధపడేవారు వీటిని తినడం వల్ల సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

ఈ విషయాలు కూడా ముఖ్యం

తాటి ముంజల్ని తాజాగానే తినాలి. లేదంటే ఒక్కరోజులోనే తినాలా చూసుకోవాలి. అంతేకానీ, ఫ్రిజ్‌లో స్టోర్ చేసి తింటే వాటిలోని పోషకాలు నశించిపోతాయి. ఆరోగ్యానికి ముప్పు కలిగే అవకాశం ఉంది.ఏ ఆహారం అయినా సరే మితంగా తింటే ఆరోగ్యానికి మంచిది. అంతేకానీ ఎక్కువగా తింటే ముప్పు. తాటి ముంజలు కూడా తక్కువ మోతాదులో తినాలని డాక్టర్స్ చెబుతున్నారు. ఎక్కువ మోతాదులో తింటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనే అవకాశం ఉంది.మీరు ఏదైనా వ్యాధులతో బాధపడుతూ మెడిసిన్ తీసుకుంటుంటే ఒకసారి వైద్యుణ్ని సంప్రదించి తాటి ముంజలు తినడం మేలు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇవి మందులతో రియాక్షన్ జరిపే అవకాశం ఉంది.వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి.

## చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న - సరితాతిరుపతయ్య



గద్వాల ఏప్రిల్ 4 (ప్రజాదర్బార్: గద్వాల మండల పరిధిలోని అనంతపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యం లో అనంతపురం స్టేజ్ దగ్గర చలివేంద్రాన్ని గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దానాలలో కెల్లా శ్రేష్టమై నది జలదానం అని పేర్కొన్నారు. భూదేవికి నీళ్లు దానం చేసే వాళ్ళు అంటే చాలా ఇష్టం అని పేర్కొన్నారు. వేసవికాలంలో నీళ్లు దానం చేసేటువంటి వారు పుణ్యాత్ములు అని పేర్కొన్నారు. వేసవి ఎండల దృష్ట్యా బాటసారులు ప్రయాణికుల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాలు ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం గ్రామ సర్పంచ్ నిత్య వెంకటేష్, ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ రాముడు ,రాజా రెడ్డి ఆంజ నేయులు జలీల్, రవి, రషీద్, లచ్చన్న, రఘు, చిన్న, క్రిష్ణనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ బోర్లను రిపేర్ చేయించిన సర్పంచ్ మల్లేష్ యాదవ్

లక్ష్మణ్ చందా మండల్ ఏప్రిల్ 4( ప్రజా దర్బార్) నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలంలోని సర్చాపూర్ డబ్ల్యు గ్రామంలో శనివారం రోజున వేసవి దృశ్య ఆ గ్రామంలో మిషన్ భగీరథ రాక ముందు వినియోగిం చుకున్నటువంటి బోర్లను మిషన్ భగీరథ వాటర్ రావడంతో వాటిని పట్టించుకోలేక అవి అలాగే పెండిం గ్లో ఉండడం వల్ల పాడు పడటం జరిగింది. కానీ గ్రామంలో త్రాగు నీరు సరిపోవడం లేదని గ్రామస్తులు చెప్పడంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ శనివారం రోజున పాడుపడ్డ బోర్లను రిపేర్ చేయించడం జరిగింది. వీటిని చేయించడం మూల కారణం మిషన్ భగీరథ వాటర్ రాణి టైం లో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామ పరిధిలో ఉన్న బోర్లను రిపేర్ చేయించడం జరిగింది. వీటిని ఆ గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకు లకు సప్లై ఇస్తామని దీంతో గ్రామంలో నీటి కొరత ఉండదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సాయి ప్రసాద్, కరోబార్ నర్సయ్య, రాజేశ్వర్ యాదవ్, నర్సారెడ్డి, షేక్ హుస్సేన్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏడు కంప్యూటర్లను అందజేయడం అభినందనీయం

### - తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బొలగాని రాములు-ఎన్నారై స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజేషన్ మేనేజర్ మెరుగు భరత్ సహకారంతో జిడిసికి ఏడు కంప్యూటర్ల అందజేత

తొర్రూరు ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్): తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సి ఎస్ ఆర్ ఫండింగ్ కమిటీ ద్వారా యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్జీవో సీనియర్ మేనేజర్ మెరుగు భరత్ ఏడు కంప్యూటర్లను అందజేయడం అభినందనీయమని తొరూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బొలగాని రాములు అన్నారు. శనివారం తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 7 కంప్యూటర్లను మెరుగు భరత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ కళాశాలకు కొత్తగా ఉన్న కంప్యూటర్ల అవసర నిమిత్తం కేవలం వాట్సాప్ మెసేజ్ ద్వారా రిక్వెస్ట్ లెటర్ ని ఫార్వర్డ్ చేయగానే దానికి యునైటెడ్ సీనియర్ మేనేజర్ గారు వెంటనే రెస్పాన్స్ ఏడు కంప్యూటర్లను (5 నుండి7 లక్షలు విలువచేసే) యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్ఆర్ఐ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మంజూరు చేశారు. వాటిని ఆవిష్కరించే కార్యక్రమంలో భరత్ సీనియర్ మేనేజర్ హాజరై ఆవిష్కరించి విద్యార్థిని విద్యార్థులకు ఇన్పిరేషన్ గా వారి యొక్క ఎదుగుదలను దేశానికి అందిస్తున్నటువంటి స్వచ్ఛంద సర్వీసెస్ను గురించి విపులంగా వివరించటం జరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో మీరు ఉన్నతమైన స్థితిలో ఎదగాలని ఎదిగిన పెద్ద దేశానికి అవసరమైన సర్వీసెస్ ని అందించేటువంటి వారిలో ముందుండాలని అందుకు ఆదర్శంగా మెరుగు భరత్ మీ దృష్టిలో ఉంచుకొని మీరు ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. అంతేకాదు పూర్వ వరంగల్ జిల్లా పరిషత్తు చైర్మన్ మెరుగు సత్యనారాయణ ఈ ప్రాంత వాసి కావడం నరసింహుల పేట మండలం ముంగిమ డుగు గ్రామం నకు చెందినవారు కావడం మన కళాశాల పట్ల ఆదరణ చూపించుటకు ఒక కారణమైం దని అన్నారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథి స్వీకర్తా విచ్చేసిన మెరుగు భరత్ మాట్లాడుతూ నేను ఈ తొర్రూరు ప్రాంతపు వాసినేనని ,టెన్త్ , ఇంటర్ నరసిం హుల పేట మండలంలో డిగ్రీ బద్రుక కామర్స్ డిగ్రీ కళాశాల హైదరాబాదులో చదివానని ఎంబీఏ కోసం లండన్ వెళ్లానని తిరిగి ఇండియాకు వచ్చి స్వచ్ఛందంగా పని చేసేటువంటి యునైటెడ్ వే ఎన్నారై ఆర్గనైజేషన్ లో ప్రస్తుతం పని చేస్తున్నానని , ఈ విధంగా ఈ కళాశాలకు కంప్యూటర్స్ ని డొనేట్ చేసేటటువంటి అవకాశం మా బాబాయి మెరుగు మల్లేశం ద్వారా నాకు కలిగిందని, ఇంకా ముందు ముందు మా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ కళాశాల కి మా వంతుగా సహాయ సహకారం అందిస్తామని, విద్యార్థినీ విద్యార్థులను చక్కటి భవిష్యత్తుకు , పెద్ద లక్ష్యాల ని



పెట్టుకొని, ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆ క్రమంలో మీ వంతుగా మీ ప్రయత్న లోపం లేకుండా చదవాలని అధ్యాపకులు అందిస్తున్నటువంటి సేవలను వినియోగించుకొని దేశానికి ఉపయోగ కరమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్ద బడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుమిగిం చారు. ఈ కార్యక్రమంలో సూపరెంట్ ఏ. మురళీకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ ఎల్ వాల్య నాయక్, డాక్టర్ సుజాత, డాక్టర్ పార్వతి, డాక్టర్ అంజుమ్ ఆరా, శ్రీ రవీంద్రారెడ్డి ,శ్రీ శ్రీనివాస్, శ్రీమతి కృష్ణవేణి, డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ రాధిక, డాక్టర్ రజిత, డాక్టర్ వెంకన్న, డాక్టర్ విజయ్, నగేష్ బాబు సోము రాజేష్ రాజేందర్ క్రాంతి అశోక్,రవీందర్, జెట్ రామ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

## జిల్లాలో 1, లక్ష 30 వేల ఎకరాలలో మొక్క జొన్న పంట సాగు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.

మహబూబాబాద్ ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్): జిల్లాలోని మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణం ఇల్లందు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ, సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయం గా మాట్లాడారు. జిల్లాలో ఈ సంవత్సరం 1లక్ష 30 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు జరిగిందని, సుమారు లక్ష ఎకరాల మొక్కలు కొనుగోలుకు వస్తున్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు సౌకర్యాలు కల్పిస్తూ వచ్చిన మొక్కజొన్నలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేయాలని, మద్దతు ధర 2400/– చెల్లించాలని రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ఈ నామ్ విధానం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. పెసర్లు, మినుములు, వేరుశనగ, తదితర పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలని ఈ పంటల ద్వారా ప్రస్తుతం మార్కెట్లో అధిక ధరలు పలుకుతున్నందున రైతులు లాభాలలో ఉంటారని అన్నారు. అందుకు సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెట్లో అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెట్లో అంతర్గత సౌకర్యాలను అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, ఏ డి ఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ డిఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.



# అందరి ఆరోగ్యం కోసం

# ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి అభినందనీయం

## సేవకు శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారం మరువలేనిది- భద్రాచలం ఎంఈఓ టి.రమ

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 04 ప్రజా దర్బార్ అందరి ఆరోగ్యం కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రాచలం ఎంఈఓ టి.రమ అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, పాల్వంచ పట్టణ బాలికల గురుకుల పాఠశాలలో, అన్నపురెడ్డిపల్లి ప్రాంతంలో బాలికల ఆరోగ్యం సామాజిక బాధ్యత అన్న అంశం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సు సిహెచ్ కళాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రాచలం ఎంఈఓ టి.రమ మాట్లాడుతూ భారతదేశంలో ఆడబిడ్డల నెలసరి కార్యక్రమం గురించి సరైన అవగాహన లేకపోవడం మూలంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం ప్రతి పాఠశాలలో ప్రతి కళాశాలలో టీనేజ్లోకి అడుగుపెట్టిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెల నెలసరి కార్యక్రమానికి అవసరమైన మంత్లీ శానిటేషన్ ప్యాడ్స్ ను ఉచితంగా ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన కూడా ఈరోజు వరకు అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. ఆడబిడ్డలకు అనేక రకాల అపోహలు మూలంగా అనేక రకాల మానసిక శారీరక సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని ఈ కీలక సమయంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో తమ పాఠశాలలో శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో వేల మంది ఆడబిడ్డలకు ఉచితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వివిధ గిరిజన గుడాలల్లో సానిటేషన్ ప్యాడ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సానిటేషన్ యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని తమ పాఠశాలలో ప్రారంభించి విద్యార్థినిలకు ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించి ఆడపిల్లల్ని చదివించి ఆడపిల్లల్ని ఎదగనించడానికి ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా సేవను గుర్తించి ఆ సంస్థలో ప్రతి ఒక్కరూ పాల్గొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభాధ్యక్షురాలు కళాసాగర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ బడినీ గుడినీ కేంద్రంగా చేసుకొని గత 14 సంవత్సరాలుగా దేశంలో అనేక రాష్ట్రాలలో దాదాపుగా 10000 మంది ఉపాధ్యాయులకు పర్యావరణ పరిరక్షణ దైవ సేవ దేశ సేవగా వారికి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగా భారత సుప్రీంకోర్టు పిలుపుమేరకు 13 సంవత్సరాలు దాటిన ప్రతి ఆడబిడ్డ ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో ఆదివాసి గిరిజన గూడాలలో సరైన అవగాహన లేక కనీసం నెలసరి కార్యక్రమాల మీద ఎన్నో అపోహల మూలంగా అనేక రకాల కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించే విధంగా ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుందని అందుకోసం ఈరోజు దాదాపు 20,000 మంది బిడ్డల కోసం ఈ కార్యక్రమాన్ని ఇక్కడ మనం ప్రారంభించడం జరిగిందని వివరించారు. అందుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి మాట్లాడుతూ ఒక ఆడబిడ్డగా ఆడబిడ్డను కన్న తల్లిగా నా జీవితంలో ఎదుర్కొన్న సమస్యల నుంచి తాను ఈరోజు ఈ సంస్థను స్థాపించి ప్రతి ఇంట్లో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో ఆనందంగా ఆరోగ్యకరంగా జీవించడానికి ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషికి తన వంతు బాధ్యతగా ఇందులో పాల్గొని వీరితో కలిసి రాబోవు రోజులలో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలలో ఆదివాసి గూడాలలో తండాలలో మహిళలకు సరైన అవగాహన లేకపోవడం మూలంగా నెలసరి కార్యక్రమాలు పరిశుభ్రమైనటువంటి బయో డీగ్రేడబుల్ తయారైన శానిటేషన్ నాప్కిన్స్ ను ఇవ్వాలని ఈరోజు సంస్థను స్థాపించారని అందుకు మీ అందరి తోడ్పాటు అందించి దేశంలో ఉన్న మహిళలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య దేశం నిర్మాణం అవుతుందని తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు. అందుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. సంస్థ ఉపాధ్యక్షురాలు సీనియర్ జర్నలిస్టు జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత శిల్పిక మాట్లాడుతూ నేడు దేశంలో మహిళల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ఆరోగ్య విషయంలో మహిళలు సరైన అవగాహన లేకపోవడం మూలంగా క్యాన్సర్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో నిమిషానికి ఒక ఆడబిడ్డ క్యాన్సర్ భూతానికి గురవుతున్నారని తెలిపారు. నేడు దేశంలో రోజు సగటున 20 నుంచి 26,000 మంది అనేక రకాల కాలుష్యాల మూలంగా జల కాలుష్యం వాయు కాలుష్యం భూ కాలుష్యం మూలంగా చనిపోతున్నారని వివరించారు. ఇప్పటికైనా మనమందరం సామాజిక బాధ్యత తోటి సరైన అవగాహనతోటి జీవించడానికి







అందరూ కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భద్ర మాట్లాడుతూ ఆడబిడ్డల చదువు ఆరోగ్యం దేశ అభివృద్ధికి చాలా ముఖ్యమైనదని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలలో అక్కడి ప్రభుత్వాలు ప్రజల విద్యకు ప్రజల ఆరోగ్యానికి ముఖ్యంగా ఆడబిడ్డల విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని చెప్పారు. సరైన అవగాహన లేకపోవడం మూలంగా ఆడబిడ్డలకు అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రతి పాఠశాలలో ప్రతి విద్యాలయంలో ప్రతి కళాశాలలో ప్రతి విశ్వవిద్యాలయంలో తప్పనిసరిగా బయో డీగ్రెబుల్ మంచిగా నాణ్యమైన మంత్లీ శానిటేషన్ నాప్కిన్స్ ఇవ్వాలని ప్రపంచ పర్యావరణ సంస్థ పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకొని పోయి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడడానికి అందరూ సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు శ్వేతా నాయుడు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం పర్యావరణ సమస్యల కోసమే కాకుండా మహిళలు ఆదివాసీల ఆరోగ్యం కోసం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు సమాజంలో వివక్షత గురవుతున్న వారి కోసం వారి ఆరోగ్యం కోసం వారి అభివృద్ధి కోసం గత 14 సంవత్సరాలుగా తమ సమస్య పనిచేస్తూ ఉందని చెప్పారు. అందులో భాగంగా భద్రాచలం శ్రీ రామచంద్ర వారి పాదాల సాక్షిగా ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించుకొని దేశంలో అన్ని రాష్ట్రాలకు అన్ని ప్రాంతాలకు విస్తరించడానికి అందరూ మాతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, జాతీయ కార్యదర్శి సాగర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు, సహాయ కార్యదర్శి ఉపేందర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగల భూపేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ భరత్, వంశీ, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్మిక డిమాండ్లు సాధించేంతవరకు పోరాటం ఆగదు

## -10వ రోజుకు చేరిన కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ రిలే దీక్షలు

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 4:కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను సాధించేంతవరకు ఐటీసీ యాజమాన్యంతో నిరసన పోరాటం ఆగదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో–కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పాషాలు డిమాండ్ చేశారు. శనివారం రిలేనిరాహారదీక్షలు 10వ రోజుకు చేరుకోవడంతో దీక్షల్లో చుక్కపల్లి సుభాస్కరరావు, వల్లంకొండ సత్యం, దారావత్ రమేష్, దాసరి రాంబాబు, యారం రాజశేఖరరెడ్డి, మనూరి రామకృష్ణ, దాసరి ప్రశాంత్, కొామెరెల్లి సతీష్లు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద కాలంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని, 14వ వేతన ఒప్పందాన్ని జేఏసీతో కలిసి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై ఐటీసీ యాజమాన్యం దిగొచ్చేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు మర్రి వెంకటరెడ్డి, బత్తుల గోపాలరావు, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, అక్కాని సర్వేశ్వరరావు, సూరిశెట్టి జగదీష్, కోడి శ్రీను, గుప్తా ఉదయ్లు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి :జిల్లా కలెక్టర్ అంకిత్





కొత్తగూడెం( టౌన్) ఏప్రిల్ 04 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలు తదితరాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు . భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మొదటగా అనంతోగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, గ్రామంలో మంజూరైన 19 ఇళ్లలో ప్రస్తుతం 3 ఇళ్లు రూఫ్ స్థాయికి చేరుకున్నట్లు అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారు గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పనుల నాణ్యత, వినియోగిస్తున్న సామాగ్రి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి నాణ్యమైన గృహాన్ని అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని, బయాలజీ వంటి విషయాల్లో డయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యుత్ సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసిన నేపథ్యంలో, ఇన్వర్టర్ ఏర్పాటు ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లపల్లి గ్రామంలో రైతు మద్దెల వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన కలెక్టర్, సాగు విధానం, దిగుబడి, ఆదాయం వంటి అంశాలపై రైతుతో చర్చించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. మండలంలో 400 ఎకరాల లక్ష్యానికి గాను 290 ఎకరాల్లో సాగు పూర్తయిందని అధికారులు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలు, ల్యాబ్, మందుల గది తదితరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన అన్ని మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, వాటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించి, అత్యవసర సేవలపై వివరాలు సేకరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని త్రాగునీటి పరిస్థితిపై విచారించిన కలెక్టర్, మిషన్ భగీరథ ద్వారా సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, ఎండాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాటర్ ట్యాంకుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, లేకపోతే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కూడా సమీక్షించారు. మొబైల్ సిగ్నల్ సమస్యలపై విచారించగా కొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు .వ్యవసాయ రంగంపై సమీక్షలో భాగంగా మండలం లో సాగు అవుతున్న పంటల వివరాలు తెలుసుకున్నా రు. నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, బోర్ల ద్వారా సాగునీటి అందుబాటుపై అధికారులను ప్రశ్నిం చారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, ప్రతి మహిళను సంఘాల్లో సభ్యురాలిగా చేర్చేలా ఉపాధి హామీ పనుల పురోగతిని కూడా సమీక్షించారు. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో మండలం లో ఉన్న అన్ని పాఠశాలలు మెనూ పాటించకపో వడంతో పాటు ఆహార నాణ్యత లోపాలు తమ పరిశీలనలో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, అన్ని పాఠశాలలను నిరంతర తనిఖీలు చేసి నిర్లక్ష్యం వహించిన అధికారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల నీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శాంతారావును హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలనుప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 4. భూపాలపల్లినియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి మార్కెట్ యార్డులో, భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవేడు గ్రామంలో మార్క్ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని పంటను విక్రయించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా రూపాయలు 2400 చెల్లిస్తూ రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలింగ్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ .కిష్టయ్య ,స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## ఈనెల 6న నాగర్కర్నూలు డైరీ సైన్స్ లైఫ్ సైన్స్ విద్యార్థులకు జాబ్ మేళా

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో డైరీ సైన్స్ మరియు బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. జాబ్ మేళా కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సిరవిన్ బయోలాజికల్ లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్‌షిప్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీ సోమవారం నాడు ఈజాబ్మేళాన్ని ర్వహించ బడుతుందన్నారు. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొననున్నట్లు ఆయన చెప్పారు. ఈ జాబ్ మేళాలో జూనియర్ ఆఫీసర్ (అనిమల్ ఫార్మ్ డెవలప్‌మెంట్), ఎగ్జిక్యూటివ్ (అనిమల్ ఫార్మ్ డెవలప్‌మెంట్) పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి.

# ఈనెల 23 నుండి శ్రీ శేషదాసుల 141 ఆరాధన ఉత్సవాలు

మల్దకల్ ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్):శ్రీ పురందర దాసులవారి శిష్య పరంపరలో అపరో క్షజ్ఞానులైన హరిదాసులుగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మొ దలకల్లు శేషదాసులవారు సకల మధ్వులకూ చిరపరిచి తులు, వీరు అనేక ఉగాభోగ ములు, సుళాదులు మరి యు కీర్తనలను రచించినారు. శ్రీ శేష దాసులవారు గద్వాల్ తాలూక ధరూరు గ్రామం కరణం వంశంలో జన్మించి నారు. వీరు ఇంద్రాంశ సంభూతులనుట జగద్విదితం, ఇంతేకాక వారు తమ కీర్తనలలో పూర్వ జన్మంలో అర్జునులైన విషయం ఉల్లేఖించినారు. వీరు తమ పూర్వ జన్మంలో శ్రీ జయ తీర్థులుగా అవతరించి శ్రీ మధ్వా చార్యులను సేవించినారు.శ్రీ మొ దలకల్లు క్షేత్రము గద్వాల నుండి 16 కి.మీ. దూరంలో ఉండి, "ఆది శిలా క్షేత్రము" (గిరిశాచలము) గా పూర్వం పురాణ ప్రసిద్ధిగాంచినది. శ్రీ శేషదాసులవారు చింత రేవుల గ్రామంలో వ్యాసరాయలచే ప్రతి ష్ఠితమైన శ్రీ ఆంజనేయ స్వామిని సేవించి, శ్రీ విజయదాసులవారి పూర్ణాను గ్రహముతో "శ్రీ గురు విజయ విఠ్ఠల" అను అంకితనా మము పొందిరి.శ్రీ పార్థివ నామ సంవత్స రము 1885 యుగాది నాడు ధరూరు నందు తమ స్వగృ హములో శ్రీ పార్థసారథిని ప్రతిష్ఠిం చి మను మడైన శ్రీ విజయ రాయు ల ఉపనయనమును అత్యంత వైభవ ముగా జరిపించి, అదే సంవత్సరము వైశాఖ శుద్ధ అష్టమిరోజునమొదలకల్లులోవైకుంఠయాత్ర చేసిరి. అదే స్థలంలో ఇప్పుడు ఒక కట్టను నిర్మించినారు. వారి చేతులపైన నడచిన సత్రము ఇప్పటికీ "దాసుల సత్రము"గా ప్రసిద్ధిగాంచింది. ఇది స్వయంభూ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాల యం ఎదురుగా ఉ న్నందున, స్వా ములవారి సేవకై దాసులవారు ఇచ్చటయే నివసిం చిరి.మంత్రాలయ ప్రభువు ఆజ్ఞతో శ్రీ టంకసాలి శ్రీనివా సాచార్యులవారు (శ్రీ రఘు దాంత తీర్థులు తమ పూర్వాశ్ర మములో) శ్రీ శేషదాసుల అష్టక ము రచించగా దీని పారాయణము చేసి భక్తులు నేటికీ తమ ఇష్టార్థ ములు పొందుచు న్నారు.మొదలకల్లు శ్రీ శేషదాసుల 141వ ఆరాధన మహోత్సవమును శ్రీ పరాభవనామ సంవత్సర వైశాఖ శుద్ధ సప్తమి, అష్టమి, నవమి తిథులయందు తేది 23, 24, 25 ఏప్రిల్ 2026 రోజులలో శ్రీ దాసుల వంశీకులు, భక్త బృందము వైభవ ముగా ఆచరిం చుటకు నిర్ణయించడమైనది.అందువలన సకల భక్త బృందం ఈ ఉత్సవమునకు విచ్చే సి తను, మన, ధనము తో శ్రీ శేషదా సుల సేవచేసి వారి ద్వారా శ్రీ హరివాయు గురువుల అనుగ్ర హమునకు పాత్రులగు టకు కోర డమైనదనీ శేషదాసుల సేవా ట్రస్ట్ అధ్యక్షు లుసి. ధీరేంద్ర దాస్ తెలిపారు.కార్యక్రమ వివరాలు గురువారము, తేది 23-4-2026,
ఉ 8.00 పంచామృత అభిషేకము,
ఉ 9.00 శ్రీ ధన్వంతరి హోమము,
ఉ 11,00: పండితులచే ప్రవచన ములు,
మ 12.30 తీర్థ ప్రసాదము,
సా. 5.00 : భజనామండళివారిచే భజనా కార్యక్రమము,సా 6.00 పండితులచే ప్రవచనములు,
సా 7.30 :దాసవాణికార్యక్రమము,
శుక్రవారము, తేది 24-4-2026,
ఉ 7.30 పంచామృత అభిషేకము,
ఉ 8.00 : పవమాన హోమము,
ఉ 9.30 : రథోత్సవము - భజనచే వివిధ భజన మండళివారిచే
11.00 : పండితులచే ప్రవచన ములు మరియు స్వస్తివాచనము,
మ 1.00 : తీర్థ ప్రసాదము,
సా 6.00 : పండితులచే ప్రవచనములు,సా 7.30 : దాసవాణి కార్యక్రమము శనివారము, తేది 25-4-2026,
ఉ 8.00 : పంచామృత అభిషేకము,
ఉ 9.00 : శ్రీ సత్యనారాయణ పూజ,
ఉ 9.30 : భజనా మండళివారిచే భజనా కార్యక్రమము,ఉ 10.30 : పండితులచే ప్రవచనములు,
మ 12.30 : తీర్థ ప్రసాదములు ఉంటాయని తెలియజేశారు.




# లిటిల్ స్కాలర్ వార్షికోత్సవం భవాని గార్డెన్ లో. నిర్వాహకులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ప్రముఖులు

ఆమనగలు ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా దర్బార్ .. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని లిటిల్ స్కాలర్ వార్షికోత్సవ సందర్భంగా ఆమనగల్ పట్టణంలో తనదైన శైలిలో ప్రత్యేకంగా ఉపాధ్యాయులు నుండి విద్యా బోధన చేయడం జరుగుతుందని ఆమనగల్ మండలంలో ప్రతి సంవత్సరం మంచి ర్యాంకులు సాధిస్తూ చదువుకున్న విద్యార్థులను పై చదువులకు పంపించడం జరుగుతుందని అటువంటి నిర్వాకులు సుదర్శన్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు ప్రత్యేక నృత్యాలతో ప్రత్యేక శిక్షణలో విద్యను అభ్యసించుటలో ప్రత్యేక తరహాలో ఆటపాటల యందు డాన్స్ ల ద్వారా ప్రత్యేక విధానం బోధించడం జరుగుతున్నదని నిర్వాహకులు చుక్క అల్లాజి, జిల్లెల్ల సుజాత సుదర్శన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఈర్ల పెళ్లి శ్రీశైలం కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ చైర్మన్ ప త్య నాయక్ ఐ ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు




# అల్వాల్ లో అసంక్రమిత వ్యాధుల వైద్య శిబిరము



అల్వాల్, ఏప్రిల్ 4 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరిధి సూర్య నగర్ లో శనివారం అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే ఎన్ సి డి (నాన్ - కమ్యూనికేబుల్ డిసీజెస్) అసంక్రమిత వ్యాధుల వైద్య శిబిరము ఏర్పాటు చేశారు. మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించడానికి ఉచిత పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ శ్రీకాంత్, సూపర్వైజర్ మరియా రాణి, సిస్టర్ సహనాజ్, ఆశ వర్కర్లు అనూష, మంజుల, కావ్య, నవనీత, మమత, స్థానికులు గొట్టిముక్కుల శ్రీనివాస్ గౌడ్, జ్యోతి గౌడ్, శారద, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: ఈ ఈ శ్రీనివాస్

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో వేసవికాలం లో తాగునీటి ఎద్దడి రాకుండా చేపడుతున్న చేతి పంపుల మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచినీటి కొరకు ప్రజల ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట ప్రత్యేక పైప్లైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేసేందుకు ప్రత్యేక నిధుల కేటాయించాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ఈ ఈ దృష్టికి తీసుకెళ్లారు.ఏఈఈ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి, యలక ఉమారాణి,వార్డు సభ్యులు షేక్ నాజాయా రియాజ్,మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న ,గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, సుభాని, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నాలుగవ రోజు ఎన్ఎస్ఎస్ శిబిరం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4( ప్రజా దర్బార్ ): వారి ఆధ్వర్యంలో వేసవి కాల ప్రత్యేక శిబిరం నాల్గవ రోజు కొనసాగింది. ఎన్ఎస్ఎస్ వాళ్లంటర్లు గొర్లఖాన్ దొడ్డి గ్రామం లో ప్రధాన రహదారుల వెంట ఊరేగింపుగా వెళ్తూ బాల్యవి వాహాలు ,మత్తు పదార్థాలు సేవించ దం,మూఢనమ్మకాలు

## ఇందిరమ్మ ఇంటి ప్రవేశం సత్యనారాయణ వ్రతం లో పాల్గొన్న ఎమ్మెల్యే. కే .నారాయణ రెడ్డి



ఆమనగలు ప్రతినిధి ఏప్రిల్ ఏప్రిల్ 4 ప్రజా దర్బార్ .ఆమనగల్ మండలంలో పాతకోట మనెమ్మ సాయిలు ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కేఎన్ఆర్. మణెమ్మ సాయిలు సత్యనారాయణ వ్రతం పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగినది మండలంలో పూర్తి అయినటువంటి అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులు గృహప్రవేశం చేయాలని పూర్తి అయిన నేపథ్యంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వారు ఉన్నారు కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ ప త్యా నాయక్ మున్సిపల్ కమిషనర్ శంకర్ మరియు చైర్ పర్సన్ యాట గీత మండల కాంగ్రెస్ నాయకులు యువ నాయకులు విజయ్ బాబా వెంకట్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్ నాయకులు మానయ్య పూసలు సత్యం గుంద్రతి కుమార్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామ సభలు వార్డు సభల పేరుతో ప్రజాధనం వృధా

### --సమస్యలకు పరిష్కారం లేని సభలు ఎందుకు.
### --జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల,ఏప్రిల్ 04,(ప్రజాధర్బార్)జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం రోజున మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మొన్న జరిగినటువంటి గ్రామసభలు,వార్డు సభలు ఎందుకోసం ఎవరి కోసం జరిపినట్టు అని ప్రశ్నించారు. గతంలో ప్రజాపాలన పేరు మీద దరఖాస్తులు తీసుకొని ఒక్కదాని కూడా సమస్యకు పరిష్కారం దొరికిందా అని అన్నారు. గ్రామసభలు వార్డు సభలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలి కానీ ఏదో నామమాత్రంగా సభలు నిర్వహించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ఏ ఒక్క హామీ అయినా అమలు అయిందా అని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పెన్షన్లు రుణమాఫీ రైతుబంధు కళ్యాణ లక్ష్మి మొన్న జరిగిన గ్రామసభల్లో చెప్తున్నారు. ఇచ్చిన హామీలు వందరోజులు అమలు చేస్తా అన్నావ్ కానీ ఇంతవరకు ఒక్కటి కూడా అమలు కాలేదు అని అన్నారు. గ్రామ సభలు పెట్టడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు వెనుకడుగు వేస్తున్నారని ఎందుకంటే ఒక హామీ కూడా అమలు చేయలేదు ప్రజలకు ఏమి జవాబు చెప్పాలని మార్పు మార్పు అని రేవంత్ రెడ్డి గెలిపిస్తే తెలంగాణలో ఏం మార్పు వచ్చిందని అన్నారు.ఎంతమంది ఆడబిడ్డలకు మహా లక్ష్మీ పతకం కింద రూ.2500,కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు చెక్కు ఇచ్చారు అని అన్నారు.విద్య భరోసా కింద ఐదు లక్షల పథకం జగిత్యాల నియోజకవర్గం లో ఎంత మంది విద్యార్థులకు అమలైందని అన్నారు.జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ కేసీఆర్ కావాలని ఎమ్మెల్యే నీ గెలిపించుకుంటే గెలిచిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కావాలని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉన్నప్పుడే సభలు నిర్వహించాలని అర్జీలు పెట్టుకుంటే సమస్యకు పరిష్కారం దొరికే విధంగా ఉండాలని అన్నారు వార్డు సభలు గ్రామసభలు గందరగోళంగా ఉన్నాయని అన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప ఈ రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదు అని అన్నారు రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచారం చేస్తూ తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాడని చెప్తున్నాడు తెలంగాణలోని కొడంగల్ నియోజకవర్గానికి వచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేశాం అని చెప్పు దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకోడుతున్నారని ప్రజలలో అతి తక్కువ కాలంలో వ్యతిరేకత సాధించుకున్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామసభలో వార్డ్ సభల పేరిట కొత్త నాటకం తెరలైపోయారు తప్ప దానివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వ ధనం వృధా అవుతుంది అని అన్నారు. మోసపూరిత మాటలకు ప్రజలు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.వార్డు సభల పేరిట ప్రజల దృష్టి మళ్లించి డైవర్షన్ పాలిటిక్స్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాలు కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తే తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అయ్యాయి అని గ్రామసభలో వార్డు సభలో ఉంచాల్సిన బాధ్యత ప్రభు త్వానికి ఉంటది అని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో ప్రజల గొంతుకై ప్రభుత్వాన్ని ఎల్లవేళలా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు బిఆర్ఎస్ కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ హరీష్ మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి జగిత్యాల రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు తుమ్మ గంగాధర్, నాయకులు గంగారం హరీష్ గంగారెడ్డి గంగాధర్ అనురాధ బొల్లారాపు కళ్యాణి, ఆరుముల్ల మానస శివకుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా కలెక్టర్

మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4: (ప్రజా దర్బార్ )జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను శనివారంపరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాం వద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన కాళికామాత అష్టోత్తర ప్రతిష్ట మూడోవవార్షిక మహోత్సవాలు:యజ్ఞంలోపాల్గొన్న 70 మంది జంటలు

వెల్దుర్తి,ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్)వెల్దుర్తి మండలంలోని మన్నేవారి జలాల్పూర్ గ్రామ సమీపంలో వెలసి న కాళికామాత అమ్మవారిఆలయంవిరాజిల్లుతుంది.గతమూడేళ్ల క్రితం కొద్దిమంది భక్తుల సంకల్పంతో కాళికామాత అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.కాళికా మత అమ్మవారి ఆలయాలు అతి తక్కువ ఉండడంతో జలాల్పూర్ లో ప్రసిద్ధిగాంచిన అమ్మవారి ఆలయానికి ఓ ప్రత్యేకత సంచరించుకుంది. నిత్యం భక్తుల ఆలయ ధర్మకర్త సహకారంతో దూపదీప నైవేద్యం కార్యక్రమాలు కొనసాగుతుండగా భక్తుల తాకిడి పెరిగింది.శనివారంఆలయ మూడవ వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

శనివారం ఉదయం మంగళ గోశా మహాగణపతి పూజ షష్టి పుణ్యవచనం గోపూజ అఖండ ప్రజ్వలనము అగ్నిప్రతిష్ట విశేష పూజలుహోమములు అమ్మవారికి భక్తులు సమర్పించుకకోన్న కోరికల మాలదరణ నిర్వహించారు. ఆదివారం 108 కుండములతో అమ్మవా రికి విశేష పూజలు యాగాలు అమ్మవారికి పంచామృత అభిషేకాలు 51శక్తి పీటల దేవతములు జయాధులు పూర్ణాహుతి మహా నైవేద్యం తీర్థ ప్రసా దాల వితరణ ఉంటుందని ఆలయ ధర్మకర్త సత్యనా రాయణ ఉపాధ్యక్షులు సుదర్శన్ లు తెలిపారు ఆధ్యాత్మికఈ కార్యక్రమాలు పురోహితుడు నాగేశ్వర శర్మ వైదిక నిర్వహణలోజరుగుతాయన్నారు. ప్రచార ధర్మకర్త బోధన్ సాయిలు తన ఆధ్యాత్మిక ఆరోగ్య పరిరక్షణ ప్రసంగా న్ని భక్తులకు వినిపిం చారు.హోమంలో 70 మంది జంటలు పాల్గొనగా భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకా రంతో నిర్మించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులు ఆలయ అభివృద్ధికి తన వంతు విరాళాలను పెద్ద ఎత్తున అందజేశారు.



# ఉచిత కంటి శిబిరానికి భారీ స్పందన -- 2000 మందికి చికిత్స



ముత్తారం, ఏప్రిల్ 4:ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్థంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం మరియు శస్త్రచికిత్స కార్యక్రమం విజయవంతంగా రెండవ రోజు ముగిసింది.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు,పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా చేశారు.రెండు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. కంటి పరీక్షలు చేయించుకున్న రోగులకు మధ్యాహ్న భోజనాన్ని కూడా నిర్వాహకులు ఏర్పాటు చేయడం విశేషం.ఈ భోజన వసతిని సుమారు రెండు వేల మందికి అందించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్,మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా,ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి,కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్,ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోలా విజయ్, సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,కుక్కల చంద్రమౌళి,నునేటి కృష్ణ,యూత్ నాయకులు కారుపాకల శ్రీకాంత్,అనుము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేక కాలినడకన పాఠశాలకు పోతున్న విద్యార్థులు..



అలంపూర్ నియోజకవర్గం ఏప్రిల్ 4, ప్రజా దర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండల పరిధిలోని పెద్దదన్వాడ గ్రామానికి చెందిన విద్యార్థులు గత పది సంవత్సరాలుగా గ్రామానికి బస్సు రానందున ఎర్రటి ఎండలో కాళ్లకు చెప్పులు లేకుండా ఐదు కిలోమీటర్లు.. ఐజా మండలం, చిన్న తాండ్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి వెళుతున్నారు. ఎన్నికల సమయంలో పాలకులు మీ గ్రామానికి రోడ్డు తెస్తాం, బస్సు తెస్తాం ,అని నమ్మబలికి ఓట్లు వేయించుకొని ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారు తప్ప సమస్యకు పరిష్కారం నేటికీ లభించలేదు. గ్రామానికి బస్సు లేక రోడ్డు లేక వివిధ రకాల వాహనాల్లో ప్రయాణించి ఎందరో ప్రాణాలు కోల్పోయారు .ఇంకెందురో విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరములు అయినా పాలకులు పల్లెల బతుకు మార్చలేదని చెప్పి గ్రామస్తులు మరియు విద్యార్థులు రహదారిపై బైఠాయించడం జరిగింది.

# గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ప్రశంసలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లో తాండ్ర గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ సందర్శించారు తాండ్రా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి,తన సొంత నిధులు 12 లక్షల,50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 67 సీసీ కెమెరాలను, గ్రామపంచాయతీ కార్యాలయరో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షితంగా ఉంటాయన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు.గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని అన్నారు.గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు మరింత సురక్షితంగా మారుతాయని చెప్పారు. నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని, ఒక సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని ఆయన పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అలాగే రూ.70 లక్షలతో చేపట్టిన అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గ్రామ సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం గ్రామంలో 5 కోట్లు రూపాయలతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంకట గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి, ఇ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, సాయి రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



## బాలిక పై వేధింపులు - యువకుడిపై పోక్సో కేసు, రిమాండ్

జైనూర్/కెరమేరి,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 4:కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలంలో ఓ బాలికపై వేధింపులకు పాల్పడిన యువకుడిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఎస్ఐ మధుకర్ వెల్లడించారు.రెబ్బెన మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన సాయికృష్ణ అనే యువకుడు, స్కూల్‌కు వెళు తున్న బాలికను తరచూ వెంటపడుతూ, ఫోన్ ద్వారా వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు.అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బాలికల భద్రత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : పచ్చిమట్ల వంశీ గౌడ్

యాదాద్రి బీబీనగర్ ప్రజాదర్బార్ మార్చి 04 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియోజకవర్గం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ అన్నారు. శనివారం పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులపై అధికార పార్టీ నేతలు దాడులు చేయడం అరాచక పాలనకు అద్దం పడుతోందని, ఆరు గ్యారెంటీలు అమలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని, ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు చేసే చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదని, గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని, రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడికి



చేసి, వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శారీరక ఉత్సాహంలో క్రీడల పాత్ర కీలకం



అల్వాల్, ఏప్రిల్ 4 (ప్రజాదర్బార్): శారీరక మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, మేధాశక్తిని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. అల్వాల్ పట్టణంలోని రెడ్డి ఎంక్లేవ్, సెలెక్ట్ టాకీస్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన "స్నూకర్ సిండికేట్" కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పూర్ణచందర్రావు, బిజెపి నాయకులు చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, మల్లికార్జున గౌడ్, అజయ్ రెడ్డి, ఉదయ్ ప్రకాష్, సూర్య, అశోక్, ప్రణయ్ రెడ్డి, నిర్వాహకులు చందు రావు, వాస్తవ్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

వేములపల్లి ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్):– నాపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని లక్ష్మీదేవిగూడెం వివో ఏ సరిత అన్నారు. శనివారం వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం లీడర్లు సభ్యులతో కలిసి మాట్లాడారు. నేను 2019లో వివోఏ గా ఎన్నికయ్యాను అప్పటినుండి సమ భావన సంఘాల అభివృద్ధికి పనిచేసేనే తప్ప ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో అన్ని సంఘాల సభ్యులు వివో ఎగా పదవిలో నేనే కొనసాగాలని తీర్మానం చేశారని తెలిపారు. ఒకవేళ నాపై వస్తున్న ఆరోపణలు నిజమైనట్లు నిరూపిస్తే నేనే విఓఏ పదవి నుండి తొలగిపోతానని అన్నారు. నేను విఓఏ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు సంఘంలో అప్పుల రికవరీ 19 శాతం గా ఉంది ఇప్పుడు 85% వరకు అప్పులను క్లియర్ చేయించి ఎన్ పి ఏ లేకుండా చేశాను. సంఘం అప్పులను ఎప్పటికప్పుడు బకాయిలు లేకుండా చెల్లించాలని కొన్ని సంఘాలకు సూచించడంతో వారు నాపై కక్ష సాధింపుగా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నేను ఐకెపి సెంటర్లలో గాని బ్యాంకు లోన్లు ఇప్పించే విషయంలో కానీ తప్పు చేశానని అక్రమాలకు పాల్పడ్డాడని అధికారులు ధృవీకరిస్తే వారు వేస్తున్న ఏ శిక్షకైనా నేను సిద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.



# గజదొంగ మోయిజ్ పై పిడి యాక్ట్ నమోదు. దాదాపు 70 దొంగతనం కేసుల్లో ప్రధాన నిందితుడు.

### -15 సంవత్సరాలుగా దొంగతనం చేస్తున్న వైనం- 2019లో ఒకసారి పీడీ యాక్ట్ నమోదు చేసి సంవత్సరం పాటు జైల్లో ఉన్న నిందితుడు.- ప్రవర్తన మార్చుకోకుండా తరచుగా దొంగతనాలు - చర్లపల్లి జైలుకు తరలింపు.- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు...

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04: ఆదిలాబాద్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న గజదొంగ మొయిజ్‌పై పోలీసులు పిడి యాక్ట్ (గ్రాతీవజవత్అజవ ఙవ్వత్అశీఅ ాాష్) నవోదు చేశారు. నిందితుడు దాదాపు 15 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ, ఇప్పటివరకు సుమారు 70 దొంగతనం కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఈ మేరకు నిందితునిపై పిడి యాక్టు నమోదు చేసినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు శనివారం తెలిపిన వివరాల ప్రకారం, మొయిజ్ 2019 సంవత్సరంలో కూడా పిడి యాక్ట్ కింద కేసు నమోదు కాగా, ఒక సంవత్సరం పాటు జైలులో శిక్ష అనుభవించాడు. అయితే జైలు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తనలో మార్పు లేకుండా మళ్లీ దొంగతనాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రతను కాపాడడం కోసం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్



మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మళ్లీ పిడి యాక్ట్ నవోదు చేయడం జరిగిందన్నారు.పీడీ యాక్ట్ నమోదైన నిందితున్ని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. నిందితుల అక్రమ కార్యకలాపాలను అరికట్టడమే పోలీసులు విధి అని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ, పునరావృతంగా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు, లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఉషేగామ్ లో ఉచిత క్షయ వ్యాధి (టిబి) పరీక్షా శిబిరం -హ్యాండ్ హోల్డ్ ఎక్స్‌రేతో ఊపిరితిత్తుల పరీక్షలు

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 4: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'టిబి ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జైనూర్ మండలంలోని ఉషేగామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్య సిబ్బంది ఉషేగామ్ గ్రామంలో ఉచిత ఊపిరితిత్తుల ఎక్స్‌రే పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించారు. టిబి వ్యాధి లక్షణాలు,నివారణ,చికిత్స విధానం గురించి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే



వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.గ్రామ సర్పంచ్ ఆత్రం నిర్మల బాయి, వైద్యాధికారి డా. వెంకన్న,హెచ్ఈఓ రమేష్,టిబి సూపర్వైజర్ సంతోష్ రాజు,ఏఎన్ఎం భారతి,హెచ్ఏ జంగు,రేడియోగ్రాఫర్ వరుణ్, పిఎంజన్మన్ స్టాఫ్ నర్స్ భీమ్ భాయి, ఎల్టీ భరత్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహానం పోర్టల్" ద్వారా పారదర్శకంగా ఆన్లైన్ బుకింగ్ ద్వారా సరఫరా:జిల్లా కలెక్టర్: హరిత

ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్)ఏప్రిల్:04 జిల్లాలో "మన ఇసుక వాహనశీ పోర్టల్" ద్వారా పూర్తి పారదర్శకంగా ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారిచే మన ఇసుక ఆన్లైన్ బుకింగ్ వెబ్ పోర్టల్ పై తహసిల్దార్లు, పంచాయతి కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, భూగర్భగనుల శాఖ సంచాలకులు గంగాధర్ రావుతో, కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఏప్రిల్ 1 నుండి ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే ఇసుకను అందించాలని, అందులో భాగంగా తహసిల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు మన ఇసుక వాహనం పోర్టల్లో పొందుపరిచిన విధులు, బాధ్యతల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇసుక రవాణాను ఆన్లైన్ ద్వారా పూర్తి పారదర్శకతతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా పై లబ్ధిదారులకు మన ఇసుక వాహనం పోర్టల్ పై వివరించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే అని తెలియ జేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలలో వేసవి త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చేతి పంపులు, బోర్ వెల్స్, పైప్ లైన్లను మరమ్మత్తులు చేపట్టి త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం ప్రతిరోజు చేపట్టాలని వీధిలైట్లు పగటి పూట వెలుగుతున్నాయని వాటికి నియంత్రికలు అమర్చాలన్నారు. ఏప్రిల్ నెలలో నిర్వహిస్తున్న జనగణలో భాగంగా ఏన్యుమరేటర్లు ఇళ్ళ జాబితాను రూపొందిస్తున్నారని, వారికి పంచాయతీ కార్యదర్శులు సహకరించాలన్నారు. భూభారతి ధరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తహసిల్దార్ లు దృష్టి సారించాలన్నారు. పిడిఎస్ బియ్యం మూడు నెలలవి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేసి ఇళ్ళ గణన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



చిట్యాల ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్)సిఐడి కార్యాలయం ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపునివ్వడంతో చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,10వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్,నాయకులు దగ్గుల సైదులు, ఆగు అశోక్ యాదవ్,బొలుగూరి సైదులు,?ఆవుల ఆనంద్, ?మాసంపల్లి వెంకన్న,?నవీన్ రెడ్డి లను చిట్యాల పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అక్రమంగా అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని తెలిపారు.

## ఘనంగా సిద్ధి బుద్ధి సహిత సంకష్ట గణపతి దశమ వార్షికోత్సవం ప్రారంభం

దోమకొండ ఏప్రిల్ 04, ( ప్రజా ధర్బార్ )కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి దేవి ( మహంకాళి ) ఆలయంలో శనివారం సిద్ధి బుద్ధి సహిత సంకష్ట గణపతి దశమ వార్షికోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉదయం వేలనే ఆలయ ప్రధాన అర్చకులు వేద బ్రాహ్మణులు భావి శరత్ చంద్రశర్మ బృందంచే వేద మంత్రోచ్చరణలు మంగళ వాయిద్యాలు భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా సిద్ధి బుద్ధి సహిత సంకష్ట గణపతి దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సామూహిక గణపతి హోమం జరిపి మధ్యాహ్నం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ గణపతి హోమం వలన జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగిపోతాయి. కార్యసిద్ధి ఐశ్వర్యం ఆరోగ్యం విజయం చేకూరుతుందని ప్రతికూల శక్తుల నుండి రక్షణ పొందుతారు. కుటుంబానికి సుఖసంతోషాలు కలుగుతాయని తెలిపారు. ఇక ఈనెల 5వ తేదీ ఆదివారం ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం వేళ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



సాముహిక గణపతి హోమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న భ

## ప్రత్యేక సవరణకు కీలకం
# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### -- సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 4:ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతి, బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ---ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేసేలా







చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకొని బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాన్ని పూర్తిచేయాలని, వారికి అవసరమైన శిక్షణతో పాటు సంబంధిత మెటీరియల్ అందజేయాలని ఆదేశించారు. అలాగే బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఎక్కడా ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఖాళీలు ఉన్నచోట వెంటనే భర్తీ చేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న ఫారం–6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 9 నుంచి 'ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' ప్రారంభం

## గ్రామీణ యువత క్రీడా ప్రతిభకు వేదిక:ఎంపీ డి.కె అరుణ

మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 4:మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఏప్రిల్ 9 నుంచి 24 వరకు నిర్వహించనున్న 'ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' ద్వారా గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె అరుణ తెలిపారు. ఈ క్రీడా మహోత్సవానికి సంబంధించి మహబూబ్‌నగర్‌లోని ఐడీఓసీ కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల, అసెంబ్లీ స్థాయి ఇన్‌చార్జులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, యువజన క్రీడాశాఖ అధికారులు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఏప్రిల్ 9న నారాయణపేటలో మహోత్సవానికి ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయి జట్లు ఏప్రిల్ 6లోపు ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 9 నుంచి 15 వరకు మండల స్థాయి, 15 నుంచి 20 వరకు అసెంబ్లీ స్థాయి, 21, 22 తేదీల్లో పార్లమెంటరీ స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 23న పరుగు పందాలు, ఏప్రిల్ 24న బహుమతుల ప్రదానోత్సవం మరియు ముగింపు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఆ రోజున తెలంగాణ గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ మహోత్సవంలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, క్రికెట్ వంటి ప్రధాన క్రీడలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలో ప్రతి క్రీడకు కోఆర్డినేటర్లను నియమించి పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. క్రీడా వేదికల వద్ద మైదానాలు, గ్రౌండ్ మార్కింగ్, తాగునీరు, నీడ కోసం టెంట్లు, అలాగే గాయాల నివారణకు ఫస్ట్ ఎయిడ్, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోటీల సమయంలో భద్రత కోసం పోలీసు



ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు. యువత శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌లకు అలవాటు పడిన యువతకు ఇది మంచి అవకాశం అని, తమ ప్రతిభను చాటుకునే వేదికగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండల ఇన్‌చార్జులు నమోదు చేసుకున్న జట్లకు క్రీడా కిట్లు అందజేసి, పీఈటీలతో సమన్వయం చేసుకుని పోటీలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. మహిళలు, బాలికలకు కూడా సమాన ప్రాధాన్యత కల్పిస్తూ వారిని క్రీడల్లో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, యువజన క్రీడల అధికారులు శ్రీనివాస్, వెంకటేష్, సుధీర్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, డిప్యూటీ సీఈఓ మల్లికార్జున్, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, మండల ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ పోస్ట్ ఆఫీస్ కొత్త ప్రాంగణంలోకి మార్పు.

చందానగర్ ఏప్రిల్ 4 ప్రజాదర్బార్ : చందానగర్ పోస్ట్ ఆఫీస్ కొత్త ప్రాంగణంలోకి మారింది. పిజెఆర్ స్టేడియం లేన్ లో ఉన్న కార్యాలయం తాజాగా హుడా కాలనీ ప్రధాన రహదారిలోని సాయిదీప హాస్పిటల్ ఎదురుగా అమైరా ఎంక్లేవ్ భవనంలోని మొదటి అంతస్తు ప్లాట్ నెంబర్ 101 లోకి మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ పోస్టల్ సర్వీసెస్ సికింద్రాబాద్ డివిజన్ సూపరింటెండెంట్ అనన్య ప్రియ మాట్లాడుతూ.. వినియోగదారుల సౌకర్యార్థం విశాల ప్రాంగణంలోకి పోస్టల్ కార్యాలయాన్ని మార్చినట్టు తెలిపారు. చందానగర్ పరిసర ప్రాంతాల ప్రజలు పోస్టల్ సేవలను విరివిగా ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇక్కడ సుకన్య సమృద్ధి యోజన, పి పి ఫ్, మిస్ స్ బి/ర్ డి, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, లైఫ్ సర్టిఫికెట్, ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ స్ పి ఓ సాగర్ దండప్ప, చందానగర్ పోస్ట్ మాస్టర్ వెంకట్ గౌడ్, కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో నిర్మిస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్‌కు మాజీ ఎమ్మెల్యే పేరు పెట్టడం సిగ్గుచేటు

నాచారం, ఏప్రిల్ 4 ( ప్రజాదర్బార్ ) కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే పేరు పెట్టడాన్ని బి జె పి నాయకులు తీవ్రంగా ఖండించారు. బి జె పి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం హెచ్ఎంటి కమాన్ వద్ద బీజేపీ నాయకులు భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బి జె పి నాయకులు మాట్లాడు తూ.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, వందల కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరు పెట్టడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇప్పటి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిజెపి మాజీ శాసనసభ సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. ?ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఉప్పల్ కారిడార్ నిర్మాణం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (చీనాూ×) ఆధ్వర్యంలో జరుగుతోంది.. కేంద్రం చేస్తున్న అభివృద్ధికి తమ పేర్లు తగిలించుకోవడం రాష్ట్ర నాయకుల దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట..



అనైతిక నామకరణం: ప్రాజెక్టు పూర్తి కాకముందే, అది కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో కడుతున్న నిర్మాణానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే పేరు పెట్టడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య. అభివృద్ధిని అడ్డుకోవద్దు: గతంలోనూ అనేకసార్లు భూసేకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఆలస్యం చేసింది. ఇప్పుడు పేరు కోసం రాద్ధాంతం చేస్తూ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు. వెంటనే ఉప్పల్ కారిడార్‌కు పెట్టిన పేరును ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గౌరవించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇట్టి కారిడార్ కు మాజీ ప్రధాని దివంగత నేత అటల్ బీహార్ వాజ్పేయి పేరు నామకరణం చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని పార్టీ నాయకులు హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గడ్డం రాజిరెడ్డి, గంధమల్ల గోపి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్రసాగర్, నవీన్ చింటూ, లింగం గౌడ్, శ్రీనివాస్, నరేష్, మధు, ఆనంద్, అపర్ణ గౌడ్, డివిజన్ మహిళా మర్చే అధ్యక్షురాలు మంజులవాని, సబితా యాదవ్, పార్వతి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి జె పి నాయకుల పై బి ఆర్ ఎస్ నాయకులు నాచారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



– నాచారం, ఏప్రిల్ 4( ప్రజాదర్బార్ ) ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈరోజు హెచ్ఎంటి నగర్ కమాన్ ముందు బిజెపి నాయకులు మొత్తం మూడు డివిజన్లో నుంచి 12 మంది హెచ్ఎంటి కమాన్ ముందు ధర్నా చేసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారని, అనంతరం బిజెపి గోపాల్ అభి క్యా హువా బిఎల్ఆర్ మార్గయా అంటూ నినాదాలు చేసారని, ఇది కాకుండా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఖబర్దార్ అంటూ నియోజకవర్గంలో ఎక్కడ తిరుగనియమంటూ బెదిరింపులకు దిగారాని ఇదే విషయమై నాచారం మరియు హెచ్ఎంటి నగర్ డివిజన్ బారాసా నాయకులు పెద్ద సంఖ్యలో నాచారం పోలీస్ స్టేషన్కు చేరి గోపాల్ గౌడ్ పై ఫిర్యాదు చేసారు. గోపాల్ గౌడ్ అనే వ్యక్తి ఇప్పటికీ పలుమార్లు అకారణంగా గొడవలు సృష్టించి నాచారంలో ఉన్నటువంటి ప్రశాంత వాతావరణాన్ని పాడు చేస్తున్నాడని తక్షణమే తనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు స్వీకరించినటువంటి ఇన్స్పెక్టర్ ధనుంజయ గౌడ్ లీగల్ ఒపీనియన్ తీసుకొని తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది అనంతరం పోలీస్ స్టేషన్ ముందు నినాదాలు చేయడం జరిగింది.

# దిష్టి బొమ్మ దహన కార్యక్రమాన్ని ఖండించిన కార్పొరేటర్ సి సింధు తపస్వి

పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 4: పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ సింధు తపస్వి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు, బెదిరింపులకు దిగడం వారి రాజకీయ దౌర్భాగ్యానికి నిదర్శనమని విమర్శించారు. తారక రామారావు , హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ నాయకులు తమ అసహనాన్ని బయటపెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేస్తోందని ఆమె ఆరోపించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, రైతు హామీలు, మహిళల భద్రత వంటి కీలక అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందని విమర్శించారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, కేటీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఆ అభివృద్ధిని చూసి అసూయతోనే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని అన్నారు. అదేవిధంగా, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సంబంధం ఉన్న రాఘవ కన్స్ట్రక్షన్ అంశంపై ప్రజల్లో ఉన్న అనుమానాలకు ముందుగా కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం, వ్యక్తిగత దూషణలు చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి అసహన రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే దుష్ప్రచారాలను ఆపి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన సమయంలో గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు

# ఇచ్చిన మాట తప్పం సర్పంచ్ పడమటి రమేష్

పుల్కల్,ఏప్రిల్04(ప్రజాదర్బార్)ఎన్నికల్లో ఇచ్చిన మాటకు తూచా తప్పకుండా నెరవేరుస్తామని సర్పంచ్ రమేష్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని ముదిమణికం గ్రామంలో బంజే సంగమేశ్వర్ గారి కుమార్తె వివాహానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. తాము అందరిలాగా మాటలతో సరిపెట్టుకోమని ఇచ్చిన మాట తూచా తప్పకుండా పాటిస్తామని ఆయన భీమ వ్యక్తం చేశారు. ఎన్నికలవేళ ఇచ్చిన హామీల మేరకు గ్రామంలో ఏంటి ఆడపడుచుకు వివాహం జరిగిన ఆ ఇంటికి చీర సారి తో పాటు మంగళసూత్రాన్ని కూడా అందిస్తున్నామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన ఈ వివాహ వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని హల్చల్ చేశారు. దీంతో గ్రామంలోని ప్రజలు ఆయన పట్ల సానుభూతితో పాటు ఆనందం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కుంజా సూర్య

ములుగు,ఏప్రిల్ 04(ప్రజాదర్బార్): ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన పిడబోయిన సారక్క, అదే గ్రామానికి చెందిన వజ్జ సమ్మక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా చనిపోగా శనివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కాసర్ల రాజు,రాయినిగూడెం సర్పంచ్ సునీత,ఉప సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు,సర్వాపూర్ సర్పంచ్ ఈక కుమార్,కొత్తూరు సర్పంచ్ రాజు,సీనియర్ నాయకులు నల్లాని సత్యం,మల్హాళ్ రావు,యూత్ నాయకులు తిరుపతి, సుమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధానానికి భూమి పూజ

## భూమి పూజ నిర్వహించిన శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి.



కొత్తూరు, ఏప్రిల్ 04 (ప్రజా దర్బార్): కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తీగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి సన్నిధానానికి శనివారం శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తీగాపూర్ అయ్యప్ప స్వామి భక్తులు మాట్లాడుతూ తీగపూర్ గ్రామానికి చెందిన కీ. శే.కందాడ శివ నందప్ప కుమారులు ఉమా శంకర్, గౌరి శంకర్ లు వారి వ్యవసాయ పొలం నుంచి అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణం కోసం దాదాపు 65 గజాల భూమిని విరాళంగా అందజేసినట్లు వారు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణానికి శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి భూమి పూజ నిర్వహించారు. అనంతరం తీగపూర్ గ్రామ అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వామి ని స్థల దాతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీగపూర్ గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ లో

# పాల్గొన్న కార్పొరేటర్ శ్యామల దినేష్



పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 4: పాల్వంచ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ లో పాలకొయ్య తండాలో ని ప్రభుత్వ పాఠశాలలో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ హెడ్మాస్టర్ మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 31 వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను చిన్నప్పుడు ఇదే స్కూల్లో చదువుకున్నాను అని, ఇదే స్కూల్ కి ముఖ్యఅతిథిగా నన్ను ఆహ్వానించినందుకు పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని, చదువును మించిన ఆస్తి ఏదీ లేదని, స్కూల్ అభివృద్ధి విషయంలో ఎటువంటి అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తానని ఆమె మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కార్పొరేటర్ శ్యామల దినేష్ గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## ఒక సిద్ధాంత పరంగా నడిచే పార్టీ భారతీయ జనతా పార్టీ.:వాల్దాస్ మల్లేష్ గౌడ్

కొల్చారం, ఏప్రిల్ 4:( ప్రజా దర్బార్ ) భారతీయ జనతా పార్టీ అంటే ఒక సిద్ధాంతంతో నడిచే పార్టీ అని భాజపా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం నాడు కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాలులో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతు ల మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పంతుల హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలంశాల పై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ నాయకులు మరియు జిల్లా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జిలు మండల కార్యవర్గ సభ్యులు జిల్లా నాయకులు కార్యకర్తలకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ శిక్షణ తరగతులలో మొదటి అంశం బిజెపి చరిత్ర పై భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్లాస్ మల్లేశం గౌడ్ వివరించారు. రెండో అంశం సైద్దాంతం భూమిక బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ వివరించారు. మూడవ అంశం మన కార్య పద్ధతి అనే అంశాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు నందా రెడ్డి వివరించారు. నాలుగో అంశం కార్య విస్తరణ నర్సాపూర్ మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్ వివరించారు. ఐదవ అంశం బూత్ నిర్వహణ ను బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ వివరించారు. ఆరవ అంశం అంత్యోదయ సిద్ధాంతాన్ని బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ వివరించారు. ఏడవ అంశం సోషల్ మీడియానర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ కొల్చారం మండలంలోని కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు, శక్తి కేంద్రం ఇన్చార్జిలకు, వివిధ మోర్చా నాయకులకు వివరించారు. అదే విధంగా మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ బిజెపి అనే ఒక పార్టీ సిద్ధాంతం పరంగా నడిచే పార్టీ అని అలాగే ఏకాత్మత మానవతావాదని నమ్మిన పార్టీ అని అంత్యోదయ సిద్ధాంతాన్ని నమ్మిన పార్టీ అని ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతం పై పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐ ఎం బి చర్చి అభివృద్ధి కొరకు రూ.1లక్ష ఆర్థిక సాయం చేసిన మాన్దొడ్డి హసన్..!



జోగులాంబ గద్వాల జిల్లా, మండల కేంద్రమైన రాజోలి పునరావాస గృహాలలోని ఆర్డిటి కాలనీలో ఉన్న ఐ ఎం బి చర్చి కు గుడ్ ఫ్రైడే సందర్భంగా.." మై తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఆఫ్ కౌన్సిల్" రాష్ట్ర అధ్యక్షులు హసన్ చర్చి అభివృద్ధి కొరకు.. రూ. 1లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా సామాజిక కార్యకర్త :మద్దూర్ గోవర్ధన్ రెడ్డి 10 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఐ ఎం బి చర్చి పెద్దలు హసన్ కు మరియు గోవర్ధన్ రెడ్డి లకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హసన్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా మున్ముందు మా సంస్థ ఆధ్వర్యంలో.. పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సాయం అందజేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు . ఈ కార్యక్రమంలో రాజేష్, సత్య, పవన్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు



బషీరాబాద్ (ప్రజా దర్బార్) బషీరాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు రెండు ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఎస్.ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఎస్.ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం కాశీంపూర్ గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఎక్మేపల్లి గ్రామం యాలాల్ మండలానికి చెందిన ట్రాక్టర్ నెంబర్లు టిఎస్ 34 హెచ్7063,టిఎస్ 34 ఇ1149 ట్రాక్టర్ ఓనర్లు నరేష్ గౌడ్,రమేష్ పై కేసు నమోదు చేసినట్లు శ్రీశైలం యాదవ్ తెలిపారు.

## బి సంజీవరావు జన్మదిన వేడుకలో పాల్గొన్న గూడ ఐలయ్య గౌడ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 4, జగద్గిరిగుట్ట కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవ్ రావు జన్మదినం వేడుకలు శనివారం అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పాల్గొని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతు

పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 4:ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు సి పి ఎం పార్టీ వారితో కలిసి పోరాటం చేస్తుందని సి పి ఎం పార్టీ జిల్లా నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. పాల్వంచ టౌన్ స్థానిక కేటీపీఎస్ గేట్ ముందు తమ డిమాండ్ల పరిష్కారానికి ఆందోళనకు దిగిన ఆర్టిజన్ కార్మికులకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఇవ్వనున్నట్టు ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొంటుందని రాష్ట్రంలో అందరికీ వెలుగులు పంచే విద్యుత్ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇది చాలా బాధాకరమని ఆందోళనకు దిగిన ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని లేదంటే ఈనెల 8 నుండి జేఏసీగా ఏర్పడి నిరవధిక సమ్మెకు దిగుతున్న కార్మికులకు సిపిఎం పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటంలో పాల్గొంటుందని సిపిఎం పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ పట్టణ



కార్యదర్శి వర్గ సభ్యులు కే సత్య ఎస్ కే నిరంజన్ పట్టణ కమిటీ సభ్యులు బి కాంతి వింజ రాములు ఎండి యాకూబ్ కురేసి తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి..

కారేపల్లి, ప్రజాదర్బార్ ఏప్రిల్ 4 స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్న ఏజెన్సీ మండలమైన సింగరేణి మండలానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందలేదని వర్షం బోర్ల ఆధారంతోని గిరిజన, గిరిజనేతర రైతులు పంటలు పండిస్తున్నారు ఈ కారణంగా పంట పెట్టుబడి పెరిగి, సకాలంలో వర్షాలు పడని కారణంగా సాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని సీతారామ ప్రాజెక్టు నీళ్లను సింగరేణి కామేపల్లి మండలాలకు అందించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. సింగరేణి మండలంలోని చీమల పాడు గ్రామంలో శనివారం ఉద్యమ కీలక నేత, సిపిఎం సీనియర్ నాయకులు రాచర్ల జయరామయ్య 30వ వర్ధంతి సభ నిర్వహించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర్ శోభన్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులోనూ ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ,రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మంత్రులుగా కీలకమైన పదవులు అనుభవిస్తూ ఏజెన్సీ మండలాలకు నీరు అందించడంలో విఫలమయ్యారని తమ సొంత నియోజకవర్గాలకు నిధులు కేటాయించడం మరియు నీళ్లు తీసుకెళ్లడం వంటి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శించారు. గిరిజన మండలాలు అందునా పేదరికం తో విలవిలాడుతూ అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న ప్రజానీకానికి అభివృద్ధి చేయకపోవడం రాజ్యాంగ విద్య అని రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు వెలగబెడితే ఏమి లాభం లేదని పేర్కొన్నారు. ఈ మండలాలకు గిరిజన శాసనసభ్యులు ఉండి సాగునీరు అందించకపోవడం లొంగుబాటుకు, స్వార్ధ ప్రయోజనాలకు తార్కాణమని తెలిపారు. చీమలపాడు ప్రాంతంలో కాలువల నిర్మాణానికి భూములు తీసుకుంటూ 2013 నిర్వాసితుల చట్టాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయడం లేదని ఇది గిరిజనులకు అన్యాయమేనని ఆయన తెలిపారు. పత్తి మిర్చి పంటలు దెబ్బతిని ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న పంట

# ఫలించిన"మంచిరెడ్డి" మంత్రాంగం

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసం

### మున్సిపాలిటీ చైర్మన్ గా టేకుల సుదర్శన్ రెడ్డి.-వైస్ చైర్మన్ గా ముత్యాల శ్యామల భాస్కర్ ఎన్నిక.- 51 రోజుల సుదీర్ఘ నిరీక్షణకు తెర





ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 04: ఎప్పుడు ఎప్పుడు అనుకుంటున్నా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు శనివారం తెరదించాడం జరిగింది. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన సమయానికి 24 మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారు. కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియ ఓటు వేయడానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కూడా హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ సభ్యులు ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ కోర్టులో మూడు పిటిషన్ అందజేసిన ఎన్నిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో లేదని ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని, ఎన్నికలు ఆరదర్శకంగా జరగాలని, ఈ మున్సిపల్ ఎన్నికలలో పాల్గొనబోమని ఎమ్మెల్యే తో పాటు పది మంది కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. మెజారిటీ కోరం బిఆర్ఎస్ కు ఉండడంతో ఎన్నికల రిటర్నిగ్ అధికారి కృష్ణా రెడ్డి చైర్మెన్ బలపరిచేవారు చెప్పండని అవకాశం ఇవ్వడంతో 23వ వార్డు కౌన్సిలర్ నీలం శ్వేత సుదర్శన్ రెడ్డిని బలపరుచగా 14 మంది చేతులు ఎత్తి ఎన్నుకోవడంతో చైర్మెన్ సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవమైనట్లు తెలిపారు. వైస్ చైర్మెన్ గా ముత్యాల శ్యామలను చిలుకల బుగ్గ రాములు, కొండ్రు త్రిలోక్ బలపరుచగా ఈమెకు 14 ఓట్లు రావడం తో ఆమెను వైస్ చైర్మెన్ గా ప్రకటించారు. సంపూర్ణ బలమున్నా ఇచ్చిన మాట ప్రకారం బిజెపికి వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చింది. ఎన్నిక అనంతరం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయాన్ని కి చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లు బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉన్న ఎన్నికలు జరగకుండా 51 రోజులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్ని నాటకాలు ఆడిన ధర్మం గెలిచిందని అన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 04: పరకాల నియోజకవర్గ కేంద్రంలోని రాజుపేటలో నూతనంగా నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్' నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల భవన సముదాయం, తరగతి గదులు మరియు ఇతర వసతుల నిర్మాణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలను అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకోసం పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఇంటిగ్రెటెడ్ స్కూల్ పనులు సకాలంలో పూర్తి కావాలని ఆయన సూచించారు. స్థానిక నాయకులు, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# రోగుల కడుపు కొడుతున్న 'సర్కారు' దవాఖానా
## నాణ్యత లేని తిండి.. లెక్కల్లో మాత్రం దండి!

కొత్తగూడెం ఏప్రిల్ 4 /ప్రజా దర్బార్: పేదవాడికి ప్రాణదానం చేయాల్సిన కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి జి జి హెచ్ ప్రస్తుతం రోగుల పాలిట శాపంగా మారుతోంది. 1986లో కేవలం 50 పడకలతో ప్రారంభమై, నేడు 350 పడకల జిల్లా ప్రధాన ఆసుపత్రిగా ఎదిగిన ఈ దవాఖానాలో అడుగుపెడితే.. అడుగడుగునా అరాచకం తాండవిస్తోంది. రోగులకు అందించాల్సిన పౌష్టికాహారం విషయంలో జరుగుతున్న భారీ కుంభకోణం నిరుపేదల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఇన్-పేషెంట్‌కు రోజుకు 750 గ్రాముల పౌష్టికాహారాన్ని అందించాలి. కానీ ఇక్కడ క్షేత్రస్థాయిలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. కటింగ్ కొడుతున్నారు రోగికి అందాల్సిన 750 గ్రాముల భోజనంలో కనీసం 200 గ్రాములు కూడా పెట్టడం లేదంటే, మిగిలిన 500 గ్రాముల ఆహారం ఎవరి జేబుల్లోకి వెళ్తోందో అర్థం కావడం లేదు. లెక్కల్లో మాత్రం అందరికీ కడుపునిండా పెడుతున్నట్లు చూపిస్తూ కాంట్రాక్టర్లు సర్కారు సొమ్మును స్వాహా చేస్తున్నారు. నీళ్ల చారు.. పప్పు లేని పప్పు: రోగులకు ఇచ్చే మజ్జిగ కేవలం తెల్లటి రంగు నీళ్లలా ఉంటోంది. ఇక పప్పుచారులో పప్పు



వెతికినా కనిపించని పరిస్థితి. కేవలం చారు నీళ్లతోనే రోగులు కడుపు నింపుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నిబంధనలకు పాతర - పర్యవేక్షణ శూన్యం ఏ రోజు ఏ ఆహారం పెడతారో తెలిపే 'ఆహార పట్టిక' వంటశాలలో గానీ, వార్డుల్లో గానీ ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. ఇది కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి నిదర్శనం. ప్రభువులకు ఆహారాన్ని అందించే సిబ్బందికి కనీస డ్రెస్ కోడ్ లేదు, చేతులకు గ్లౌజులు లేవు, ముఖానికి మాస్కులు లేవు. ప్రశ్నిస్తే తప్ప అప్పటికప్పుడు వేసుకోని మొండివైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా ప్రధాన ఆసుపత్రి అధికారులు ఏసీ గదులకే పరిమితమై, వంట గదుల వైపు కన్నెత్తి చూడకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. కాంట్రాక్టరుకు, అధికారులకు మధ్య ఉన్న "అవగాహన" వల్లే ఈ దోపిడీ జరుగుతోందని రోగులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి ఆశతో వచ్చే పేదల నోటికాడ ముద్దను లాగేసుకుంటున్న ఈ దోపిడీపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. కాంట్రాక్టర్ వైఖరిని మార్చడమో లేక బ్లాక్ లిస్ట్‌లో పెట్టడమో చేయాలి. రోగులకు నాణ్యమైన, నిర్ణీత పరిమాణంలో ఆహారం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ గారిని మరియు వైద్య ఆరోగ్య శాఖాధికారులను ప్రజలు కోరుతున్నారు

# వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం. ఎంపీడీవో మల్సూర్ నాయక్.




నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; మండల వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులకు ఈనెల 6 నుండి 10వ తారీఖు వరకు ఓరియంట్యుయేషన్ ప్రోగ్రాం ను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ శనివారం తెలిపారు. మండల కేంద్రంలో గల రైతువేదిక నందు ఉదయం 10:00 నుండి సాయంత్రం వరకు ఐదు రోజులపాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు వచ్చే వార్డు సభ్యులు పాస్ ఫోటో ఆధార్ కార్డు తప్పకుండా తీసుకురావాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం వార్డు సభ్యులు తప్పక సద్వినియోగశీ చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి:జిల్లా కలెక్టర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4( ప్రజా దర్బార్): గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూని ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. విద్యార్థులు చదువు తోపాటు బిఎస్ జీ, ఎన్ సీ సీ కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొ నడంతో వారిలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయ కత్వ లక్షణాలు పెంపొందడా నికి అవకాశం ఉందన్నారు.

అలాగే సామాజిక సమస్య లపై అవగా హన కలగడమే కాక వివిధ సేవా కార్యక్ర మాల్లో పాల్గొనడం జరు గుతుందన్నారు. బి ఎస్ జి విద్యా ర్థులకు వారి శిక్షణ అనంతరం ఇ చ్చే సర్టిఫికెట్ భవిష్యత్తులో వారు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఉపయోగ పడుతుందన్నారు. ము ఖ్యంగా పోలీసు శాఖలో రాణించేందుకు ఈశిక్షణదోహద పడుతుందన్నారు. ఈ శిక్షణ పొందేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు ఎక్కువగా అవకాశం ఉ ంటుందని, జిల్లా విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వార్షిక పరీక్ష లు దగ్గర పడుతుండడంతో విద్యా ర్థు లు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వేస వి సెలవుల్లో విద్యార్థులు వివిధ కళలపై, ఇతర అంశాలపై నైపుణ్యా లు పెరిగేందుకు శిక్షణ తీసుకోవా లని ఈ సం దర్భంగా కలెక్టర్ విద్యా ర్థులకు పిలుపుని చ్చారు.

అంత కు ముందు జిల్లా కలెక్టర్ కు విద్యా ర్థులు ఘనంగా స్వాగతం పలుకు తూ స్కార్ఫును, బాడ్జిని అందజే శారు. అలాగే జ్యోతి ప్రజ్వలన చేసి, భారతమాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంత రం స్కౌట్స్ విద్యార్థులు పరేడ్ నిర్వహించగా అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు చేసిన వివిధ స్కిట్ ప్రదర్శనలు, స్వాగత నృత్యం ఆకట్టుకుంది.

చివరగా అతిథులు విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్య క్రమంలో డిఇఓ విజ యలక్ష్మి, బి ఎస్ జి రాష్ట్ర కోశాధికారి రాజగోపాల్, రాష్ట్ర శిక్షకులు అమర జ్యోతి, రవి కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుకాదేవి, స్కౌట్ మాస్టర్లు కృష్ణ కుమార్, ప్రశాంత్ కుమార్, గైడ్ కెప్టెన్లు డా. యాసిం బీ, కవిత, పలువురు విశ్రాంత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# మోమిన్ పేటలో ఘనంగా 'రన్ ఫర్ జీసస్ ' వేడుకలు



మోమిన్ పేట, ఏప్రిల్ 4: ప్రజా దర్బార్ మోమిన్ పేట మండల కేంద్రంలో 'రన్‌వేజ్ జీసస్' వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు నిర్వహించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేడుకల భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, సాంగ్స్, సాక్ష్యాల పంచిక, మరియు యువత కోసం నిర్వహించిన ప్రేరణాత్మక సందేశాలు ఆకట్టుకున్నాయి. సంఘంలోని ప్రముఖులు పాల్గొని విశ్వాసం, ప్రేమ, సేవా భావం వంటి విలువలపై సందేశాలు అందించారు. కార్యక్రమం సందర్భంగా ప్రార్థనా గీతాలు ఆలపించగా, భక్తులు ఉత్సాహంగా స్పందించారు. కార్యక్రమం సాఫీగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భద్రతా చర్యలు కూడా కట్టుదిట్టంగా అమలు చేశారు. ఈ వేడుకలు ముఖ్య అతిథిగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ షద్రక్ సుధాకర్ హాజరై మాట్లాడారు ప్రాంతీయ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, సామాజిక ఐక్యతకు దోహదపడినట్లు నిర్వాహకులు తెలిపారు.



# వైభవంగా ఆంజనేయస్వామి గుడి వార్షికోత్సవం





ప్రజాధర్బార్ మహబూబ్ నగర్ ప్రతినిధి :మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని మర్లు ఎస్ ఆర్ నగర్ లో ఆంజనేయ స్వామి గుడి వార్షికోత్సవ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది.
గుడి నిర్మించి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం గుడి వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. 80 ఇత్తడి కళశాలతో ఐదుగురు పండితులు ప్రత్యేక పూజాలు చేశారు. కళశాలను పట్టుకుని మహిళలు ఆలయం చుట్టూ ప్రధక్షణలు చేశారు.
అనంతరం గుడి ప్రాంగణం లో హోమం నిర్వహించారు. ఆంజనేయ స్వామి మూల విగ్రహానికి అభిషేకం,అలంకరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలు కాలనీ వాసులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. తీర్థ ప్రసాదాల అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో కాలనీ పెద్దలు శ్రీకాంత్ గౌడ్,చంద్రారెడ్డి, లక్ష్మి నారాయణ, భాను ప్రకాష్,అనిల్, శంకర్ రెడ్డి, రాఘవేందర్, సుదర్శన్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, రాధికా గౌడ్, కవిత, లయ, చంద్రకళ, మంజుల, శ్వేత,కాలనీ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ లక్ష్యం



పరిగి, ఏప్రిల్ 04(ప్రజాదర్బార్)గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పరిగి బిజేపి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ నం1 పాఠశాల ఆవరణలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ తరపున అందించే ప్రోత్సహక నగదును పరిగి పట్టణ బీజేపీ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ మాడల్ స్కూల్ 2025 సంవత్సరంలో 10 వ తరగతి టాపర్ విద్యార్థులకు 2వేల ఐదు వందవ రూపాయల చెక్కులను అందజేశారు.మండల స్థాయి టాపర్ విద్యార్థులు మొత్తం 12 మందిని ఎంపిక చేయగా పట్టణంలోని నంబర్ వన్ స్కూల్ దగ్గర డి, మౌనిక జెడ్పిహెచ్ఎస్ నస్కల్, నేనావత్ తులసీరామ్ జడ్పీహెచ్ఎస్ నెంబర్ 2, కుమారి సహస్ర జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పరిగి,బుడవ దివ్య కేజీబీవీ నస్కల్ విద్యార్థులకు చెక్కులు అందజేయడం జరిగింది. మిగతా విద్యార్థులకు వారి ఇంటి దగ్గరికి వెళ్లి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పెంటయ్య గుప్తా, శ్యాంసుందర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు, వార్ల ఆంజనేయులు జిల్లా బిజెపి నాయకులు, ఎస్పీ శ్రీనివాస్ పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతికి స్పీకర్ కు ఆహ్వానం

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,4,ఘట్ కేసర్ మండలం అన్నోజిగూడ గ్రామంలో ఈనెల 14న జరుగు అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రతి గడ్డం ప్రసాద్ కుమార్ ను వివిధ సంఘాల నాయకులు ఆహ్వానించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో కపిలవస్తు బుద్ధ విహార్ ట్రస్టీ అధ్యక్షులు బాలాజీ సోన్ కాంబ్లే, సమతా సైనిక దళ్ రాష్ట్ర సంఘటకులు డాక్టర్ మహేందర్ జాదవ్, రాష్ట్ర ప్రణాళిక అధికారి శుభం కాంబ్లే, సామ్రాట్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భీమ్ మోడ్కే, నాయకులు సురేష్ కాంబ్లే, కుమార్ దోసల, కసుకుర్తి శ్రీహరిలు స్పీకర్ ను కలిసి అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్కడ నిర్వహించు కార్యక్రమాలను వివరించారు. 14వ తేదీ భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ను ఆరాధించడం కాదని, ఆయనను ఆచరించాలని సూచించారు. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న మతోన్మాద, కులోన్మాద ఘటనలకు అంబేద్కర్ ఆలోచన విధానమే సరైన సమాధానం అన్నారు. ఈ దేశంలో మనుషుల మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా సోదర భావంతో దేశ సమాగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అంబేద్కర్ కోరుకున్నారని అన్నారు. కులమత విభేదాలు వీడి సమ సమాజం కోసం ఆయన కన్న కలలను నిజం చేసేందుకు యువత చైతన్యవంతమై కృషి చేయాలని పిలుపునిచ్చారు. 14న అన్నోజిగూడలో జరుగు భారీ ర్యాలీ, బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## స్థానిక శివాలయం ఆర్చి నిర్మాణమునకు స్థలం పరిశీలన



మేళ్లచెరువు ఏప్రిల్ 4 ప్రజా దర్బార్మేళ్లచెరువు మండల కేంద్రంలో స్థానిక శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం నకు ఆర్చి నిర్మాణం చేయుటకు ఇండియన్ బంకుసమీపం వద్ద దేవదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు దేవాలయ అర్చకులు స్థల పరిశీలన శనివారం పర్యవేక్షించారు రాష్ట్ర ప్రభుత్వం మహాశివరాత్రి సందర్భంగా దేవాలయానికి కోటి రూపాయల అభివృద్ధి నిధులు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మంజూరు చేయించగా ఆ నిధుల నుండి 23 లక్షల రూపాయలను ఆర్చి నిర్మాణం చేసేందుకు కేటాయించారు. ఈ ఆర్చి నిర్మాణమునకు దేవాదాయ శాఖ డి శ్రీనివాస్ శర్మ ఏఈ కిరణ్ కుమార్ నిర్మాణ అనుకూల స్థలమును పరిశీలించి ఇస్టమేషన్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మంత్రి గారి ఆదేశాల మేరకు తొందరగా ల్యాండ్ నిర్ణయించి ప్లాన్ ఎస్టిమేషన్ వేసి టెండర్ కు వెళ్లాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెండ్లిలచ్చయ్య కార్యనిర్వహణ అధికారి నాగేల్ల శం బిరెడ్డి అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ శివ ధనుంజయ శర్మ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి భాస్కర్ రెడ్డి చౌటపల్లి వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ సింగారం సైదులు హరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు


## త్రాగు నీటి సమస్య రాకుండా చూస్తా

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్04(ప్రజా దర్బార్)వేసవి కాలం దృష్ట్యా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు త్రాగు నీటి సమస్య రాకుండా చూస్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య అన్నారు.శనివారం వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశము చైర పర్సన్ గడ్డం అనన్య అధ్యక్షతన మునిసిపల్ కమిషనర్ గంగుల విక్రమ సింహా రెడ్డి నిర్వహించారు. ఈ కౌన్సిల్ సాధారణ సమావేశంలో 14 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ...వేసవి కాలం దృష్ట్యా పురపాలక సంఘ పరిధిలో ఎక్కడ కూడా నీటి సరఫరా సమస్యలు లేకుండా చూడాలని,వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. అందరు గ్రౌండ్ డ్రైనేజి సమస్యలను వార్డు అధికారులు, కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.వాటర్ టాక్స్ దశలవారీగా 6 నెలల లోపు చెల్లించాలని ప్రజలందరూ చెల్లించాలని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరములో 90శాతం పైగా ఆస్తి పన్నులు వసూలు చేసిన బిల్ కలెక్టర్లను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి,కౌన్సిలర్లు,అధికారులు ఉన్నారు.

# ప్రతిభకు సత్కారం..

## --గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ దాగి ఉంది--- ప్రతి ఇంట్లో 'కోహినూర్ వజ్రం'... సరైన మార్గనిర్దేశంతో అద్భుతాలు సాధ్యం-- యెన్నం శ్రీనివాస్ రెడ్డి




ప్రజాదర్బార్ మహబూబ్ నగర్ ప్రతినిధి ఏప్రిల్ 4: వెనుకబడిన వర్గాల విద్యార్థుల్లో ఉన్న అపార ప్రతిభను వెలికితీయడంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కీలకంగా మారుతున్నాయని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ ద్వారా ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఘనంగా సన్మానించారు. జిల్లాలో ఎంపికైన 80 మంది విద్యార్థుల్లో 60 మంది ఈ శిక్షణ పొందినవారే కావడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---సరైన వాతావరణం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గనిర్దేశం ఉంటే గ్రామీణ విద్యార్థులు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఐఐటీ, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించగలరని చెప్పారు. ప్రస్తుతం ఎంపికైన విద్యార్థుల్లోనే భవిష్యత్ దేశ నిర్మాతలు కనిపిస్తున్నారని పేర్కొన్నారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన ఈ పిల్లల ప్రతిభ అసాధారణమని, వారిని కంటికి రెప్పలా కాపాడుతూ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం సమాజ బాధ్యత అని అన్నారు. మహబూబ్‌నగర్‌కు భౌతిక సంపదలు తక్కువైనా, పిల్లల తెలివితేటలే అసలు సంపద అని పేర్కొంటూ---ప్రతి ఇంట్లో ఒక "కోహినూర్ వజ్రం" ఉందని, ఆ ప్రతిభను మెరుగుపరిస్తే అద్భుతాలు సాధ్యమవుతాయని తెలిపారు. విద్యార్థి జీవితంలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని, ఈ దశలో క్రమశిక్షణ, పోటీ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వివరించారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ క్యాంపు ద్వారా విద్యార్థుల్లో ఈ లక్షణాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేసి ఇంటర్మీడియట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన కోచింగ్ కార్యక్రమాల ద్వారా 116 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ వంటి కోర్సుల్లో ఉచిత సీట్లు సాధించారని గుర్తుచేశారు. విద్యార్థులకు అందిస్తున్న రీజనింగ్, ఇంగ్లీష్ శిక్షణ భవిష్యత్తులో పోటీ పరీక్షలకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. అనంతరం మెరిట్ స్కాలర్‌షిప్ సాధించిన విద్యార్థులు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# షారోమ్ కేరళ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు









మహబూబ్‌నగర్. ఏప్రిల్04(ప్రజాదర్బార్):- మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రములోని షారోమ్ కేరళ స్కూల్ పాఠశాల ఆవరణలో రెండవ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ జేమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భగవత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రేపటి భవిష్యత్తులో ఆంగ్లభాష పట్ల నైపుణ్యం ప్రదర్శిస్తూ ముందుకు సాగే విధంగా పాఠశాల ప్రిన్సిపాల్ యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తున్నారు. మన పిల్లలు కూడా ఇంట్లో ఆంగ్ల పరిభాషలో మాట్లాడుతుంటే ఎంతగానో ముద్దు ముద్దు గా ఉంది అన్నారు. రేపటి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించే విధంగా పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుంది. వారి తెలిపారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు పలువుని ఆకర్షించే విధంగా ప్రేరేపించాయి ఆటపాటలతో అల్లరించారు.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?

మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్ ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..: వాల్ నట్స్‌లో ఆల్ఫా-లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్లు కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కండరాల పనితీరుకు..: వాల్ నట్స్‌లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నిషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు.